# పనులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలి : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



16లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 3, ఆగష్టు 2023 16 పేజీలు


## ఫలించిన ఆర్‌టిసి కార్మికుల పోరాటం




- ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం
- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బిల్లు
- చారిత్రాత్మక నిర్ణయమంటున్న కార్మికులు
- కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు



ప్రభాతవార్త, సూర్యాపేట : ఆర్‌టిసిలో ఆనందహేళ. ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమంటున్నారు. కార్మికుల కుటుంబాల్లో కొత్త కాంతులు. మిన్నంటిన కార్మికుల సంబరాలు. కార్మికుల ఆనందానికి అవధులు లేవు. సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ప్రభుత్వం స్పందించింది, ఇచ్చిన హామీ అమలు చేసింది. దీంతో ఆర్‌టిసి కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. విధుల నిర్వహణలో ఏళ్ల తరబడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంస్థ ఇచ్చిన టార్గెట్‌లను పూర్తి చేయడంలో నిరంతరం శ్రమించారు. రోడ్డు రవాణా సంస్థ ప్రవేశపెట్టిన పలు పథకాలపై ప్రచారం చేయడంలో ముందు వరుసలో నిలిచారు. పథకాల పట్ల ప్రయాణీకులు ఆకర్షితులయ్యేలా చేశారు. విధుల నిర్వహణలో

వివరాలు 2లో..

## గ్రామ పంచాయతీలో అసలు ఏం జరుగుతుంది..?




తవ్విన కొద్ది బయటకువస్తున్న అక్రమాలు

ఒకే ఇంటినెంబర్‌పై ఇరువురికి ధృవీకరణ

క్షేత్రస్తాయిలో కనిపించని అధికారుల పర్యవేక్షణ

మునుగోడు, ప్రభాతవార్త : మండలవ్యాప్తంగా చీకటిమామిడి గ్రామ పంచాయితీపరిధిలో అసలు ఏం జరుగుతుందని ప్రజలు ఆలోచనలో పడ్డారు. గ్రామకంఠం భూములు, ప్రభుత్వ భూములను కొంత మంది ఉన్నత కుటుంబీకులు కబ్జా చేసుకొని అక్రమంగా గ్రామ పంచాయితీ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టిన విషయం వరుస కథనాలతో ప్రచురిస్తున్నా అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయని అభిప్రాయ పడుతున్నారు. గ్రామ పంచాయితీలో తవ్విన పంచాయితీ కార్యదర్శి అక్రమాలు బయటకొస్తున్నాయి. గ్రామ పంచాయితీలో ఒకే ఇంటినెంబర్‌పై వేరు వేరు

2లో...

## అనధికార వెంచర్లపై విచారణ ముమ్మరం

వరుస కథనాలతో స్పందించిన అధికార యంత్రాంగం

డిపిఓ ఆదేశాల మేరకు కదిలిన క్షేత్రస్థాయి అధికారులు




గుండాల ప్రభాతవార్త : చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని నిబంధనలకు నీళ్లు వదులుతున్న వ్యవహారాలపై కూపీ లాగుతుంది. దీనికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి ఫామ్ లాండ్స్ ముసుగులో అనధికారిగా వెంచర్లు నిర్వహిస్తూ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తున్నట్లు ఇటీవల ఆరోపణలు, సంఘటనలు వెలుగులోకి వచ్చిన వివరాలపై డిపిఓ ఆదేశించగా క్షేత్రస్థాయి మండల పంచాయతీ అధికారులు విచారణ బుధవారం మండలంలోని మరిపడిగ, అనంతారం, వెల్మజాల తదితర గ్రామాల్లో పర్యటించి లోతైన విచారణ నివేదికలు తయారు చేసే పనుల్లో

2లో...

## ఆపరేషన్ ముస్కాన్ అదరహో..

- రికార్డు స్థాయిలో నల్లగొండ పోలీస్ శాఖ
- ఒక్క జులై నెలలో 85మంది పిల్లల రెస్క్యూ
- కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగింత
- నల్లగొండ ఎస్పీ అపూర్వరావు




ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : పలకా... పట్టి అ,ఆ, అంటూ అక్షరాలు దిద్దాల్సిన చిట్టిచేతులు ఇటుక బట్టీల్లో నలిగిపోతుండడాన్ని నల్లగొండ జిల్లా పోలీసు టీమ్ చూస్తూ ఊరకోలేకపోయింది. వెట్టిచాకిరితోనే బంధీ అయిపోతున్న పసిబల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేసింది. ఒక్కరు కాదూ.. ఇద్దరు కాదు... ఏకంగా 85 మంది పసి పిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడింది. ప్రతి ఆరు నెలలకొకసారి నిర్వహించే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండజిల్లా పోలీసు శాఖ రికార్డు స్థాయి కేసుల్నీ నమోదు చేసి పసిపిల్లలను కాపాడింది. నల్లగొండ జిల్లా పరిధిలోని

2లో...

## ఫలించిన ఆర్‌టిసి కార్మికుల పోరాటం

మొదటి పేజీ తరువాయి

ఎన్నో సవాళ్లను అధిగమించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వంపై పోరు సాగించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ నిలుపుకోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కెసిఆర్ ఫ్లెక్సీలకు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు చేస్తున్నారు. ఆర్‌టిసి కార్మికుల సంబరాలు మిన్నంటుతున్నాయి. 2015లో ఆంధ్రప్రదేశ్ నుండి టిఎస్ ఆర్‌టిసి వేరు చేయబడింది. తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని నగరాలు, పట్టణాలకు రవాణా సౌకర్యం కల్పిస్తుంది. రాష్ట్రంలో 97 ఆర్‌టిసి డిపోలు ఉన్నాయి. 1932లో నిజాం రాష్ట్ర రైల్వేలో భాగంగా తెలంగాణలో మొదటిసారిగా రోడ్డు రవాణా సంస్థను ఏర్పాటు చేశారు. దీనిని నిజాం రాష్ట్ర రైల్వే రోడ్డు రవాణా శాఖగా పిలిచేవారు. అనంతరం ఈ సంస్థను 1951, నవంబర్ 1న హైద్రాబాద్‌లో విలీనం చేశారు. మొదటగా వేళ్ల మీద లెక్కపెట్టే సంఖ్యలో ఉన్న బస్సులు పదుల సంఖ్యలో కార్మికులతో ప్రారంభమైన రోడ్డు రవాణా సంస్థ నేడు వేల సంఖ్యకు చేరింది. వినూత్న పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు కొత్త కొత్త నమూనాలతో బస్సులు తయారు చేసి నడుపుతున్నారు. ప్రయాణీకుల అభిరుచికి తగ్గట్టుగా బస్సులను తయారు చేస్తూ తెలంగాణ ఆర్‌టిసి ముందు వరుసలో నిలబడుతుంది. వెన్నెల, గరుడ, రాజధాని, ఇంద్ర, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు సర్వీస్ బస్సులను నడుపుతూ ఆదాయం పెంపుకు ఆర్‌టిసి ఎంతగానో కృషి చేసింది. నష్టాల్లో ఉన్న ఆర్‌టిసిని లాభాల బాటలోకి తెచ్చేందుకు పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆర్‌టిసి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. 2019, అక్టోబర్‌లో 54 రోజుల పాటు కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి, ఇచ్చిన హామీని అమలు చేసింది. ప్రజా రవాణాను విస్తృతపరచి మరింత పటిష్టం చేయాలనే సంకల్పంతో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి జూలై 31న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలో 43,373 మంది ఆర్‌టిసి కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందనున్నారు. నేటి నుండి రాష్ట్ర శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే బిల్లు ప్రవేశపెట్టనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు ఆర్‌టిసి డిపోలు ఉన్నాయి. కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ, దేవరకొండ, నార్కెట్‌పల్లి, యాదగిరిగుట్ట బస్ డిపోలు ఉన్నాయి.

ఈ డిపోల పరిధిలో 2465 మంది ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందనున్నారు. వీరిల్లో డిపో మేనేజర్లు, అసిస్టెంట్ డిపో మేనేజర్లు, రీజనల్ మేనేజర్లు, సూపర్‌వైజర్లతో పాటు సిబ్బంది కూడా ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం కూడా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం వారికి కొండంత బలాన్ని ఇచ్చింది. ఇప్పటికే ఆర్‌టిసి సేవలు విస్తరింపాయి. 2020, జూన్‌లో సంస్థ కార్గో సేవలను ప్రారంభించింది. ఈ సేవలను విస్తృతపర్చడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఈ శ్రమ వెనుక కార్మికుల కృషి ఎంతగానో ఉంది. అదే విధంగా బస్ ట్రాకింగ్ యాప్‌ను 2022, జూలై 26న ఆర్‌టిసి సంస్థ ఉన్నతాధికారులు ప్రవేశపెట్టి ప్రారంభించారు. బస్సు ఎక్కడ ఉంది? ఎప్పుడు వస్తుంది? అని తెలుసుకునేందుకు గాను ఈ యాప్ ప్రయాణీకులకు ఎంతగానో ఉపయోగపడింది. బస్సు కోసం గంటల తరబడి ఎదురు చూడకుండా ఉండేందుకు ఈ యాప్‌ను ప్రవేశపెట్టారు. మరెన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపధ్యంలో కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకోవడంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపధ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేస్తున్నారు. తమ సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కిందని కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ అదరహో..

మొదటి పేజీ తరువాయి

మూడు సబ్ డివిజన్‌లో ఎస్పి కె. అపూర్వరావు నేతృత్వంలో ఒక్క జులై నెలలోనే 80కేసుల్లో 85 మంది పిల్లలను రెస్క్యూ చేయడం రికార్డుగా నిలిచింది.

**ఆపరేషన్ స్మైల్ ఏంటంటే...**

కేంద్ర హోంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్‌శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొకసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిన మైనర్లను, వీధి బాలలను, ఇటుకబట్టీలో నిర్భంద కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్న వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే.

**నల్లగొండ జిల్లాలో 85 మంది సేఫ్...**

నల్లగొండ జిల్లా ఎస్పి కె. అపూర్వరావు నేతృత్వంలో నల్లగొండ దేవరకొండ, మిర్యాలగూడ డివిజన్ల పరిధిలో జులై 1, 2023 నుంచి జులై 31 2023 నాటికి ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల్లోభాగంగా 85 మంది పిల్లలను రెస్క్యూ చేశారు. నల్లగొండ డివిజన్ పరిధిలో 34 కేసుల్లో 36 మంది బాలురు, ఒక్క బాలికను రెస్క్యూ చేయగా, మిర్యాలగూడ డివిజన్‌లో 30కేసుల్లో 32 మంది బాలురు, దేవరకొండ డివిజన్‌లో 16కేసుల్లో 16 మంది బాలురను, మొత్తంగా 80 కేసుల్లో 84 మంది బాలురు, ఒక్క బాలికను రెస్క్యూ చేయడం గమనార్హం.

**పోలీసులు అక్కున చేర్చుకోవడంతో బడిబాట...**

చిన్నారుల మొహంలో చిరునవ్వులు వికసించాలన్న ప్రధాన లక్ష్యంతో నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నల్లగొండ జిల్లా సత్ఫలితాలిస్తోంది. తప్పిపోయి నిరాదరణకు గురై ఉన్న చిన్నారులు తల్లిదండ్రుల అక్కున చేరుతుండగా వెట్టిచాకిరీలో మగ్గుతున్న బడీడు బాలకార్మికులు చదువుబాట పడుతున్నారు. బాలల సంక్షేమాన్ని కాంక్షిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆపరేషన్ స్మైల్ పేరుతో నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపుతోంది. ఎస్పి కె. అపూర్వరావు ప్రత్యేక చొరవ తీసుకొని తల్లిదండ్రులకు భవిష్యత్తు, చదువుకోకపోతే కలిగే నష్టాలు, ఉన్నత విద్య వల్లే కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై పూసగుచ్చినట్లు వివరించారు.

**చిరునవ్వు చూడడమే లక్ష్యం.. జిల్లా ఎస్పి కె. అపూర్వరావు**

వెట్టిచాకిరి మగ్గిపోతున్న చిట్టిచేతులను కాపాడి వారి మొహాల్లో చిరునవ్వు చూడడమే లక్ష్యం ఒక్క నెల రోజుల్లోనే 85 మంది పిల్లలను రెస్క్యూ చేశాము. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించి పిల్లలకు వెట్టి నుంచి విముక్తి కల్పిస్తాం. తాత్కాలిక అవసరాల కోసం చిన్నారుల భవిష్యత్తును చిదిమేయొద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం.

## అనధికార వెంచర్లపై విచారణ ముమ్మరం

మొదటి పేజీ తరువాయి

నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా మండలంలోని అనంతారం, వెల్మజాల గ్రామాలలో అనధికారిక వెంచర్లుగా రియల్ వ్యాపారులు, నిర్వహించడమే కాకుండా ఏకంగా సుద్దాల చెరువులో మునిగిన భూములను అధికారులను మచ్చిక చేసుకుని ఎకరాల భూములను నాలా కన్వర్షన్ కింద ఇటీవల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అనుమతులు పొందినట్లు తెలుస్తుంది. అదే గ్రామానికి చెందిన ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారి నాలా కన్వర్షన్ చేసుకొని దర్గా తాను కొనుగోలు చేయని భూములను సైతం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గజాలుగా ఓపెన్ ప్లాట్లుగా పట్టాల మార్పిడి చేసిన సంఘటన సైతం కళ్లకు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ లబ్ధిదారులను నట్టేట ముంచే తరహాలో బ్రోకర్లు ఒర్జింగులు కరపత్రాలను తయారు చేసి నిబంధనలను గాలికి వదిలేస్తున్నారన్న ఆరోపణలు ఈ ప్రాంతంలో బలంగా వినిపిస్తున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయ యోతర భూములుగా నాలా కన్వర్షన్ ద్వారా ప్రోసీడింగ్లులు పొందే సమయంలో నిబంధనలను విస్మరిస్తున్నట్లు సమాచారం. వెంచర్లు నిర్వహించే రియల్ వ్యాపారులు కొనుగోలు చేయని భూములను సైతం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పట్టాల మార్పిడి చేపట్టడం కాకుండా నాలా పర్మిషన్ పొందే సమయంలో ధరణి చట్టంలోని నూతన మార్గదర్శకాలను పూర్తిగా తుంగలో తొక్కుతున్న అధికారులు ఈ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా కొరడా జలిపిస్తే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

## గ్రామ పంచాయతీలో అసలు ఏం జరుగుతుంది..?

మొదటి పేజీ తరువాయి



కుటుంబీకులు గ్రామంలోనే నివాసం ఉంటున్నట్లుగా పంచాయతీ కార్యదర్శి ధృవీకరణ పత్రాలు అందజేయడం గమనార్హం. గ్రామ పంచాయితీ పాత రివిజన్ రికార్డు ప్రకారం ఆ ఇంటి నెంబరులో నివాసం ఉంటున్న ఇంటి యజమానిపేర్లు వేరువేరుగా ఉన్నాయి. పాత, కొత్త రివిజన్ రికార్డుల ప్రకారం ఆ ఇద్దరు యజమానులు అర్హులే అనే విషయం నమ్మదగింది. కానీ గత కొద్దిరోజుల క్రితం అదే ఇంటిపై ఆ ఇరువురు యజమానులకే కాకుండా మరొక వ్యక్తికి నివాస ధృవీకరణపత్రం ఇవ్వడం జరిగింది. ఈ అక్రమ ఇంటి యజమాని నివాస ధృవీకరణ పత్రంపై పంచాయితీ కార్యదర్శికి గ్రామస్థులు ఫిర్యాదు చేయగా సదరు అక్రమ ఇంటి యజమాని ఆధార్‌కార్డు, మరియు ఓటర్ ఐడి కార్డు ప్రామాణికంగా చేసుకొని ఆ ఇంటినెంబర్‌లో ఇతను కూడా నివాసం ఉంటున్నట్లుగా ధృవీకరణ పత్రం అందజేశారని లిఖితపూర్వకంగా తెలిపారు. ఇదే కాకుండా గ్రామంలోని గ్రామ కంఠం భూములను ఎలాంటి ఆధారాలు లేకుండా తనకు సన్నిహితంగా ఉండే వ్యక్తులకు రివిజన్ రికార్డులలో పేరు నమోదు చేస్తున్నారని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో పంచాయితీ కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతున్నాడని పలువురు వార్డు సభ్యులు వాపోతున్నారు. పలుమార్లు మండల అధికారుల దృష్టికి వార్డు సభ్యులు తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు పంచాయితీ కార్యదర్శి అక్రమాలకు అడ్డులేకుండా పోతుందని, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని గ్రామ పంచాయితీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యేతీరుపై అసంతృప్తుల సమావేశం

**డిండి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

మండలంలోని రుద్రాయిగూడెంలో బుధవారం దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మండలంలోని వివిధ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి పలువురు ప్రముఖులు ప్రసంగిస్తూ ప్రస్తుత శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ వ్యవహార శైలి, పనితీరుపై తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు. తన ఒంటెద్దు పోకడలతో పార్టీకి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సొంత పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశ్య పూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజల పక్షాన కొట్లాడే నాయకులను అవమానాలకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. సంస్థాగతంగా బిఆర్‌ఎస్ పార్టీకి ఘనమైన మద్దతు ఉన్న ఎమ్మెల్యే దురుసు ప్రవర్తనవల్ల పార్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించాలంటే అభ్యర్థిని మార్చవలసిన అవసరం ఉందని గుర్తించి ఈసారి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్‌ని ప్రాతిపదించారు. ఆనంతరం అందరూ తమ మద్దతును దేవేందర్‌నాయక్‌ని బలపరుస్తు తీర్మానిచ్చారు. ఈతీర్మానాన్ని పార్టీ అధిష్టానానికి పంపిస్తామన్నారు. పార్టీ నాయకులంతా కలిసి తీసుకున్న ఈనిర్ణయాన్ని అధిష్టానం దేవేందర్‌నాయక్‌ని తమ అభ్యర్థిగా సూచిస్తే గతంలో కంటే ఎక్కువగా మెజారిటీ సాధించి బీఆర్‌యస్ పార్టీ పతకాన్ని దేవరకొండ ఖిల్లా పై ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. లేనిపక్షంలో ఈ మండల నాయకులంతా తమ తమ అభిప్రాయాల మేరకు ఇతర దారులు



వెతుక్కొక్క తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవరకొండ ఎంపిపి నల్లగాసు జాన్‌యాదవ్, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి పుల్లయ్య,వావిల్‌కోల్ సర్పంచి దొంతినేని దామోదర్‌రావు,మాజీ ఎంపిటిసి దొంతినేని రాఘవేంద్రరావు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, దొంతినేని యాదగిరిరావు,శాంతిగూడెం సర్పంచి, భాస్కర్‌రెడ్డి,బ్రాహ్మణపల్లి సర్పంచి,బి.రాజు ఎర్రగుంటపల్లి ఎంపీటీసీ యాసాని హనుమంతరెడ్డి, సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ పి.కృష్ణారావు, చెరుకుపల్లి సర్పంచ్ ఏమిరెడ్డి వెంకటరెడ్డి, బోలనపల్లి సర్పంచి భాస్కర్, గోనకోల్ రాజేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గోన బోయినపల్లి సర్పంచ్ వెల్జాల అలివేల మాధవయ్యనర్సిరెడ్డి, ఖానాపూర్ సింగిల్ విండో డైరెక్టర్ చంద్రారెడ్డి, వావిల్ కోల్ ఉపసర్పంచి, డిండి ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, ఆంజనేయులు శేషాయి కుంట సర్పంచ్ రాజు, బురాన్ పూర్ సర్పంచ్ లక్ష్మీవెంకట్ రాములు, పడమటి తండా సర్పంచ్ నిజాం నగర్ సర్పంచ్ సైదులు, ఉపసర్పంచ్ శంకర్ నాయక్ మండల బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద బుధవారం ఇరువురు మోటార్ సైకిల్ దొంగలను అరెస్ట్ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిల్లేపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం అగ్రహారం గ్రామానికి చెందిన ఏసుబాబు(26), నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన అతని సావిత్రయ్య అలియాస్ తేజ (27)లు యూనికాన్ ద్విచక్ర వాహనం ఏపి 07 డిఎన్ 1328నెంబర్ గల వాహనంపై నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు వెళుతుండగా అనుమానం వచ్చి వారిని తనిఖీ చేసి విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. దాచేపల్లి మండలం గామాలపాడుకు చెందిన బత్తుల శివ తన ద్విచక్ర వాహనాన్ని నేరేడుచర్లలోని ఒక మెడికల్ షాప్ వద్ద పార్క్ చేసి వెళ్లివచ్చేలోపు అపహరణకు గురైందని ఫిర్యాదు చేయడంతో వాహనాలను తనిఖీ చేస్తుండగా చిల్లేపల్లి వద్ద వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

## ముర్రు పాలు తాపించాలి

నడిగూడెం, ఆగస్టు 2 ప్రభాతవార్త



ముర్రు పాలతో బిడ్డకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నందున పుట్టిన గంటలో బిడ్డకు ముర్రు పాలు తాగించాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, ఎంపిడిఓ యర్రయ్య అన్నారు. తల్లి పాలు తాగితే విటమిన్ ఎ, సి, డి, ఇ, కె, ప్రోటీన్స్, మినరల్స్, కొవ్వులను, చక్కెర పదార్థాలను బిడ్డకు కావాల్సిన సమతుల్యత పుష్కలంగా ఉంటుందన్నారు. బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకాలాగా శక్తిని ముర్రు పాల ద్వారా అందించాలన్నారు. వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉండడంతో నీళ్ల విరేచనాలు, ఇతర వ్యాధులు రాకుండా కాపాడుతుందన్నారు. ముర్రు పాలు తాగిన బిడ్డలో గుండె జబ్బులు, క్యాన్సర్, బిపి, తీవ్ర శ్వాసకోశ, ఎలర్జీ వ్యాధులను ఎదుర్కొనే శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్, ఎంపిఓ లింగారెడ్డి, ఎపిఎం రామలక్ష్మి, అప్పయ్య, రజిని, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, మంగ, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాలు

అనంతగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి ఎంపిడిఓ విజయ అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలన్నారు. ముర్రు పాలులో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని, తల్లిపాలు అమృతమన్నారు. తల్లి పాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, మండల సమాఖ్య ఈసీ సభ్యులు, సీసీలు, వివోఏలు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో గర్భిణీలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసిన అంగన్వాడీ

నాగార్జునసాగర్, ఆగష్టు 2, ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ ప్రభుత్వ కమలా నెహ్రూ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్య కేంద్రంలో పరీక్షలకు వచ్చే గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ సెంటర్ల నుండి మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అందులో భాగంగా బుధవారం ప్రభుత్వం కమలా నెహ్రూ ఆస్పత్రి నాగార్జున సాగర్ నందు ఆరోగ్య పరీక్షలకు వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ సెంటర్‌లోని మెను ప్రకారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గ్రుడ్లు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బ్రహ్మారెడ్డి, డాక్టర్ నగేష్, సెక్టార్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, చారి, గంగా, ఏఎన్ఎం నిర్మల, స్టాఫ్ నర్సులు, పైలాన్ అంగన్వాడీ టీచర్లు హాజరైనారు. దీనిలో భాగంగా తల్లిపాల వారోత్సవాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, ఆగష్టు 2, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మల్లయ్య మరణించారు. విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకల మల్లయ్య మృతి చెందడం పార్టీకి తీరని లోటు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. వీరి వెంట జోగు వెంకన్న, నల్ల వెంకటయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ అద్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 1:



అనుముల మండలం పంగవానికుంట తండా గ్రామానికి చెదిన సపావత్ వసంతికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అధ్వర్యంలో 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. సపావత్ వసంత చిన్నతనంలోనే తల్లితండ్రులు చనిపోగా తన అమ్మమ్మే పెద్ద చేసి పెళ్లి చేసింది. తనకు మూడు సంవత్సరాల పాప ఉన్నది సంవత్సరం క్రితం పక్షపాతం రావడంతో భర్త వదిలేసిపోయాడు. ఈమధ్యనే వాళ్ల అమ్మమ్మ కూడా చనిపోవడంతో ఒంటరిగా చిన్న పాపతో ఇబ్బంది పడుతున్న తనను చూసి చుట్టు పక్కల వారు బుసిరెడ్డి ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించి పరిస్థితి గురించి వివరించారు. విషయం తెలుసుకునన ఫౌండేషన్ నిర్వాహకులు వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## హాలియా నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించిన శోభన్‌బాబు

హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 1:



హాలియా నూతన ఎస్.ఐ.గా శోభన్‌బాబు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఎస్.ఐ.గా పని చేసిన క్రాంతికుమార్ నల్లగొండ హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ కాగా నిడమనూరు ఎస్.ఐ.గా పని చేసిన శోభన్‌బాబు హాలియా ఎస్.ఐ.గా బాధ్యలను చేపట్టారు.

## తోటి మిత్రుని కుటుంబానికి అండగా

నార్కట్‌పల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త



మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన ఆదిమల్ల లోకేష్ గత కొద్ది కాలంగా నార్కట్‌పల్లిలో స్థిరనివాసం ఉంటున్న ఆదిమల్ల లోకేష్ ఇటీవలి గుండెపోటుతో మరణించగా పోతినేనిపల్లి గ్రామానికి చెందిన అతని మిత్రులు బుధవారం బుధవారం లోకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.వారికి కొంత ఆర్థిక సహాయం కూడా చేశారు.ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఆదిమల్ల సందీప్, ఆదిమల్ల జలంధర్, భీంపాక శంకర్, ఆదిమల్ల శివరాజు, శ్రీకాంత్, రాజు,వంశీ,గణేష్,భీంపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన ప్రిన్సిపాల్

దేవరకొండ,2ఆగష్టు,ప్రభాతవార్త:

జాతీయ,రాష్ట్ర స్థాయి రగ్బీపోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నల్లగొండ జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దాసరి పృధ్విరాజ్‌తో కలిసి బుధవారం దేవరకొండలో మహాత్మాజ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజిత స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు దీర్ఘకాలి ప్రణాళిక ఏర్పాటు చేసుకుని ఆ ప్రయాణంలో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా లక్ష్యంవైపు పయనిస్తే ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటిపి సోమంజీర్,డిప్యూటి వార్డెన్ వెంకటరమణ, రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

డిండి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని దాక్యతండా గ్రామానికి చెందిన నేనావత్ క్రిష్ణ,నేనావత్ శ్రీను అను వ్యక్తులు ఇద్దరు మొబైల్ విషయంలో గొడవ పడగా, ఈజరుగుతున్న క్రమంలో శ్రీను అను వ్యక్తి క్రిష్ణను కొట్టి వెనక్కి నెట్టి వేయగా సిమెంట్‌రోడ్డుపై పడి తలకి బలమైనగాయం కాగా, చికిత్సనిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం క్రిష్ణ మరణించినాడు. ఇట్టి విషయమై మృతుని తమ్ముడు బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డిండి సర్కిల్ సిఐ సురేష్, ఎస్ఐ దేరంగుల సైదులు తెలిపారు.

## 28వ రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

పెద్దవూర, ఆగస్టు 2 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగ సంఘం జెఏసి పిలుపు మేరకు జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా పెద్దవూర మండల గ్రామపంచాయతీ కార్మికులు 28వ రోజు దున్నపోతుకు మెమో రండం ఇచ్చి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు మంగారెడ్డి, ప్రధానకార్యదర్శి ప్రభాకర్, మల్లయ్య, వెంకటయ్య, శ్రీనివాస్‌నాయక్, వేణు, పెద్దులు, రమణమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యపై ఎమ్మెల్యే పైళ్లకు వినతి

బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 28వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తమ న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని కోరుతూ మండలానికి వచ్చిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి కార్మి కులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, పొట్ట యాదమ్మ, ఈశ్వర, బాలయ్య, వందన, రమేష్, రామరాజు, మల్లేశం, అండాలు, గోవింద్, సుధ, హంస, బానోత్ వెంకన్న, పొట్ట రవి, స్వామి, నర్సమ్మ, లింగమ్మ, మైసమ్మ, యాదగిరి తదితరులున్నారు.

## యాదవ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

వేములపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

యాదవుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో ఆగస్టు 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న యాదవ మహాగర్జన విజయవంతం చేయాలని కట్టంగూర్ మాజీ జడ్‌పిటిసి జటంగి నర్సయ్య యాదవ్ అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో యాదవ గర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన యాదవులకు 22 ఎంఎల్ఏ సీట్లు, ఎంపి సీట్లు నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పించాలని యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఎస్ఎన్‌టి రిజర్వేషన్ పునరుద్ధరించాలని రెండో విడత గొర్రెల పంపిణీ తక్షణమే అమలు చేయాలని డిడిలు కట్టి నెలలు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన తక్షణమే డిడిలు కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తిరుగుడు రవి యాదవ్,మిర్యాలగూడెం డివిజన్ కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, యాదవ సంఘం గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు యాదవ్, జ్వాల యాదవ్, జిల్లా యువజన కార్యదర్శి అంజి యాదవ్, వేములపల్లి మాజీ సర్పంచ్ జడ రాములు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు చిలకల మురళీ యాదవ్, గుండెబోయిన మల్లయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు చింతల చెర్వు లింగయ్య యాదవ్, బోర మారయ్య యాదవ్, జక్కుల అంజి, దొంగరి శ్రీనివాస్‌తోపాటు యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన బ్యాంక్ శాఖను ప్రారంభించిన సర్పంచి

డిండి, ఆగస్టు 2 ప్రభాతవార్త

డిండి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆపోజిట్ నందు ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నూతన బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమం సర్పంచి మేకల సాయమ్మకాశన్న వారి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. అనంతరం కస్టమర్లకు బ్యాంకులో గోల్డ్‌లోన్ పెడితే ఎంత ఇంట్రెస్ట్ పడుతుంది, ఎలా ఉంటది అనే వివరాలు సీనియర్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీను, మారం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు విద్యార్థుల భవిష్యత్‌కు నాంది కావాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త*



తొలిమెట్టు విద్యార్థుల భవిష్యత్‌కు నాంది కావాలని ఎంఈవో సలీం షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక సిసిరెడ్డి విద్యాలయంలో కోదాడ, అనంతగిరి మండలాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తొలిమెట్టులో భాగంగా తెలుగు భాషా ఉపాధ్యాయులకు శిక్షణను ప్రారంభించి ఆయన మాట్లాడారు. విద్యా ర్థులకు రాయడం, చదవడం, చతుర్విధ ప్రక్రియలు రావడం లేదని జాతీయ సర్వేలు చెబుతున్నాయని, విద్యార్థుల్లో ఈ సామర్థ్యాలు పెంపొం దించడానికి రాష్ట్ర విద్యాశాఖ తొలిమెట్టు అనే కార్యచరణతో చేపట్టిం దన్నారు. ఇందులో భాగంగా సమర్థవంతమైన భోదన కోసం ఉపాధ్యాయులకు శిక్షణలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. మూడు దశలుగా నేటి నుండి ఈ నెల 8వ తేదీ వరకు జరిగే తెలుగు, గణితం, ఆంగ్లం సబ్జెక్టుల శిక్షణను సద్వినియోగం చేసు కోవాలన్నారు. శిక్షణలో సులువైన పద్ధతిలో విద్యాభోదన రిసో ర్స్‌పర్సన్‌లు అవగాహన కల్పిస్తానరన్నారు. ప్రతి విద్యార్థికి వర్క్‌బుక్స్, ప్రతి ఉపాధ్యాయుడికి పీరియడ్ ప్లాన్స్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల చేత వర్క్‌బుక్స్‌లోని పాఠ్యాంశాలు సాధన చేయించి గుణాత్మక విద్యను సాధించా లన్నారు. ఉపాధ్యాయులు శిక్షణకు తప్ప కుండా హాజరు కావాలన్నారు. శిక్షణ కాలంలో ఎలాంటి సెలవులు మంజూరు చేయ బడవన్నారు. ఈ కార్య క్రమంలో మండల నోడల్ అధి కారులు తల్లాడ శ్రీనివాసరావు, ఉస్కుల రామారావు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కె. సుజాత, రాజు, ఆర్‌పిలు ఎండి హమీద్, రమేష్, ఎస్. శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు, మదన్‌మోహన్, జయంత్, సిఆర్‌పిలు వెంకట రమణ, సుజాత, హైమావతి, సీతారాం, శ్రీనివాసరావు, ఎంఎస్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

*కోదాడ రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త*



గర్భవతులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలదే కీలకపాత్ర అని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీ పార్కులో స్త్రీ శిశు సంక్షేమ భవనంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమ్మపాలు అమృతం లాంటివని, తల్లి పాలు ఎలా పట్టాలి? ఎప్పుడు పట్టాలి అనే విషయంలో తల్లులు అవగాహన కలిగి ఉండాలన్నారు. గర్భిణీలకు, చిన్నారులకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. అదే విధంగా గర్భవతులుగా ఉన్నప్పటి నుండి కాన్పు అయ్యేంత వరకు మంచి పోషకాహారం, ఆకుకూరలు, గ్రుడ్లు, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. దాంతో పాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉచుకోవాలని, ప్రతి నెల గర్భిణీలు పరీక్షలు చేయించుకోవాలన్నారు. రక్తహీనత, బిపి ఉన్న గర్భిణీలకు పుట్టిన బిడ్డకు ఉమ్మనీరు పడిపోయి పొట్టలోనే చనిపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వీరికి అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు సహకరించేలా పనిచేయాలన్నారు. తల్లిపాలు పట్టించే విషయంలో ఉన్న అపోహలను తొలగించి అవగాహన కలి ్పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, గర్భిణీలు పాల్గొన్నారు.

## పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు శ్రేష్టమైనవి

*మునగాల, ఆగస్టు 2 ప్రభాతవార్త*



పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల ప్రత్యేక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు జన్మించగానే పుట్టిన బిడ్డకు తల్లి వెంటనే ముర్రుపాలు పట్టించడం వలన ఎన్నో రకాల ఔషధ గుణాలు కలిగిన విటమిన్లు లభిస్తాయన్నారు. అదే విధంగా రెండు సంవత్సరాల పాటు పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలు ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా శారీరక దృడత్వంతో ఆరోగ్యవంతులుగా తయారవుతారని, తల్లి పాలలో విటమిన్ ఎ, విటమిన్ కె సమృద్ధిగా పిల్లలకు అందడం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ఉప్పుల రజిత జానకిరెడ్డి, కెజిబివి ప్రత్యేక అధికారి సునీత, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, మాణిక్యం, ఎల్లమ్మ, రూప, మణి, కమల, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సమభావన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం, ఆగస్టు 2 ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున అప్రమత్తంగా ఉండాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కండ్ల కలక కూడా అంటు వ్యాధి అయినందున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకరి నుండి మరొకరికి వేగంగా వ్యాపిస్తుందని, ఇబ్బంది అనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. భాదితుల వస్తువులను తాకవద్దని చేతులను శు భ్రం చేసుకోవాలని, కళ్లద్దాలు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, డాక్టర్ హరినాథ్, ఆరోగ్య కార్యకర్తలు రాధ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీల కోసం 102 వాహనం

*కోదాడ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు చేసిన 102 అమ్మ ఒడి వాహనాలను ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రారంభించిన సందర్భంగా కోదాడ సామాజిక ఆరోగ్య కేంద్రానికి నూతన వాహనాన్ని మ ంజూరు చేశారు. ఈ సందర్భంగా సదరు 102 వాహనాన్ని బుధవారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్. వెంకటేశ్వర్లు ఆసుపత్రి అవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అమ్మ ఒడి వాహనాల సేవలను వినియోగించుకోగలరని, కండ్ల కలక, సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. టి హబ్ రక్త పరీక్ష సేవలు కూడా ఆసుపత్రికి వచ్చు వారు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహా, డాక్టర్ సురేష్, లక్ష్మణ్, రాకేష్, వైష్ణవి, వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది సతీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి నివేదిస్తాం

*నడిగూడెం, ఆ గస్టు 2 ప్రభాతవార్త*



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని ప్రభుత్వానికి నివేదిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతా రామయ్య అన్నారు. సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగినంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కేబినెట్‌లో చర్చకు రానంత మాత్రాన పెన్షనర్లు అధైర్య పడవద్దన్నారు. విశ్రాంత ఉద్యోగులకు హెల్త్ కార్డులు, పిఆర్‌సి, పెండింగ్ డిఎలు, రూ. 398 ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ల చెల్లింపు తదితర సమస్యలు ఉద్యమ కార్యాచరణ ద్వారా పరిష్కరిస్తామన్నారు. సమస్యలను ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులంతా సంఘం చేపట్టే ఉద ్యమాల్లో పాల్గొని సహకరించాలన్నారు.

## గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు

*నడిగూడెం, ఆగస్టు 2 ప్రభాతవార్త*



వర్షాకాలంలో జీవాలకు వివిధ రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని, ముఖ్యంగా ఆవులు, గేదెలలో గాలికుంటు, మూతి పుండ్లు, కాళ్లలో పుండ్ల వ్యాధి వ్యాపించి జ్వరం వచ్చే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో నేటి నుండి పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నడిగూడెం పశు వైద్యాధికారి అఖిల తెలిపారు. వైరస్‌తో వ్యాధులు సంక్రమిస్తాయని నివారణలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను ఈ నెల 3 నుండి 30 వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 3న బృందావనపురం, వల్లాపురం, తెల్లబెల్లి గ్రామాల్లో, 4 నుండి 8 వరకు వేణుగోపాలపురం, సిరిపురం, తెల్లబెల్లి, 9 నుండి 13 వరకు నడిగూడెం, నారాయణపురం, రత్నవరం, 14 నుండి 20 వరకు రామాపురం, కాగితరామచంద్రాపురం, 21 నుండి 24 వరకు చాకిరాల, కరివిరాల, ఎఖ్లాస్‌ఖాన్‌పేట, 25 నుండి 30 వరకు శ్రీరంగాపురం కేశవాపురం గ్రామాల్లో శిబిరాలను నిర్వహించి గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నులి పురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*అనంతగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త*



మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో నులి పురుగుల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ వేయించండి అనే నినాదంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నేడు పిహెచ్‌సి పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1–19 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులకు ఉచితంగా నట్టల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. నేడు మాత్రలు తీసుకోని వారికి 10వ తేదీన తిరిగి మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళావతి, విజయ్‌కుమార్‌ఖ, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, శైలజ, రమ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### మరొకరి పరిస్థితి విషమం

*గరిడేపల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త*



మండలంలోని అప్పన్నపేట శివారులోని కంకర మిల్లుల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. మిర్యాలగూడ పట్టణానికి చెందిన గువ్వ ధనుంజయ్(53) హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖలో టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. విధులు ముగించుకుని మి ర్యాలగూడకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. మండలంలోని అప్పన్నపేట శివారులోని కంకరమిల్లుల వద్ద చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన కాలపంగు కళ్యాణ్ (25) గరిడేపల్లి వైపు నుంచి హుజూర్‌నగర్‌కు వెళ్త ఎదురుగా వస్తున్న ధనుంజయ్ వాహనాన్ని ఢీకొట్టాడు. ఈప్రమాదంలో ధనంజయ్, కళ్యాణ్ కు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ ఇద్దరిని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధనంజయ్ పరిస్థితి విషమంగా ఉండటంతో మిర్యాలగూడకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు ధనుంజయ్ మృతి చెందాడు. కళ్యాణ్ పరిస్థితి కూడ విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలి - ప్రమాదాలను నివారించాలి

### - బస్సులను ఆర్‌టిసి బస్‌స్టేషన్ వద్ద నిలపాలి - ప్రయాణికులు సహకరించాలి- డిఎస్‌పి ప్రకాశ్‌యాదవ్

*గరిడేపల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ – కోదాడు ప్రధాన హైవే రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోదాడు డిఎస్‌ పి ప్రకాశ్ యాదవ్ ఆదేశించారు. గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌ను బుధ వారం రాత్రి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు ఇటీవల ఈహైవే కొత్తగా నిర్మించిన అనంతరం వాహనాల రాకపోకలు పెరిగాయని, వాహనాల వేగం కూడ పెరిగిందని దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహన దారులు వేగ నియం త్రణపై దృష్టి పెట్టాలని ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. గరిడేపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలో హైవే కొంచెం ఇరుకుగా ఉందని, దీంతో ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆర్‌టిసి బస్సులు నిలప కుండా చర్యలు తీసుకుంటామని, బస్సులు ఆర్‌టిసి బస్టాండ్‌కు వెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌టిసి అధికారులను కోరారు. బస్సులు పోలీస్‌స్టేషన్ సమీపంలో నిలపకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డిని ఆయన ఆదేశించారు. రోడ్లపై ఇష్టమొచ్చినట్లు ద్విచక్ర వాహనాలను నిలపవద్దని, ఆవిధంగా నిలిపిన వాహనాలపై జరిమానా విధిస్తామన్నారు. బస్సులు బస్టాండ్ వద్ద నిలిపేందుకు ప్రయాణికులు సహకరించాలని కోరారు. సంబంధిత కోదాడు, మిర్యాలగూడ డిపో అధికారులకు ఈవిషయంపై లెటర్ పెట్టాలని ఎస్ఐని ఆదేశించారు. నిర్లక్ష్యంగా బస్సులను ఇక్కడే నిలిపినట్లయితే ఆర్‌టిసి బస్సులపై జరిమాన విధించాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణను ఆయన పరిశీలించారు. ఆయన వెంట హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి ఉన్నారు.

## చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం కృషి - ఎంపిపి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త*



నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహార్ని అందించడానికి ఏర్పాటు చేసిన అంగన్‌వాడి కేంద్రాలను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి పూర్తి కృషి చేస్తానని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం జడ్పీ చైర్మన్ నిధులు రూ.2 లక్షలతో ప్రహరి గోడ, బాత్రూం, రూ.3 లక్షలతో మొతనతం భవనాన్ని పెయింటింగ్ వేయించిన చౌటబాయి అంగన్‌వాడి కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.కేంద్రంలోని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి మాట్లాడారు.మండలంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలను కూడా పెయింటింగ్ వేయించడానికి పూరితనే కృషి చేస్తామని, ప్రజాప్రతినిధులు దీనికి సమ సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు సరిత, అంజమ్మ, వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, పుల్లెంల మహేశ్, పసునూరి శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పల్లెల్లో అభివృద్ధికే ప్రభుత్వం కృషి-ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త*



కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన పల్లెల అభివృద్ధికి పూరితనే కృషి చేస్తూ అన్ని పల్లెల్లో కూడా రోడ్లు, నీళ్ళు వంటి మౌలిక సదుపాయాలను కల్పించడానికి ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో రూ.1.6 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. పిడబ్ల్యుడి రోడ్డు నుండి చిప్పలపల్లి వరకు రూ.1 కోటితో నిర్మించనున్న బిటి రోడ్డును, పిడబ్ల్యుడి రోడ్డు నుండి బాజకుంట వరకు రూ.50 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు అదే విధంగా అక్కెనపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బగత్

*హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 1:*



మైనార్టీ కార్పోరేషన్ నిధుల నుంచి చిరు వ్యాపారులకు 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న సబ్సిడీ రునాల చెక్కులను 11 మంది మైనార్టీకు 15 లక్షల రూపాయల విలువల గల చెక్కులను ఎమ్మెల్యే నోముల భగత్ హాలియాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో బుధవారం ఒదజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కులాల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను అదుకుంటున్న నాయకులు కేసీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, యడవల్లి మహేందర్‌రెడ్డి, వెంపటి శంకరయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, నల్లగొండ సుధాకర్, రామలింగయ్య, నల్లబోతు వెంకటయ్య, కేశ శంకర్, ఎన్నమల్ల సత్యం, దోరేలప్లి వెంకన్న, సురభి రాంబాబు, చావల సైదులు, చెన్ను దొనిమిక్, అన్వర్, రామలింగయ్య, బందిలి సైదులు, మట్టారెడ్డి, సైదులు, షకీల్, జానకిరాములు, మారయ్య, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రు పాలు శిశువుకు మొదటి టీకా

*హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 1:*



ముర్రు పాలు శిశువుకు మొదటి టీకా అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలో గర్భినీ, బాలింతలకు, మహిళలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పుట్టిన అరగంటలోనే ముర్రుపాలు పట్టించడం వల్ల అది బిడ్డకు ఇచ్చే మొదటి టీకా అని, డబ్బా పాలు, తేనే, గ్లూకోజ్ వాటర్ ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్స్‌కు గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల నిండిన తర్వాత బాలామృతంతో పాటు ఇంట్లో వండే ఆహార పదార్థాలు అలవాటు చేయాలని తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ ఫరజానాబేగం, గౌస్యాబేగం, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త*



పుట్టిన బిడ్డలకు తల్లి పాల ఆవశ్యకత, వాటి యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలను బుధవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం, బ్రాహ్మణ వెల్లెంల, అక్కెనపల్లి గ్రామ పంచాయితీల పరిధిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు యానాల మాధవి అశోక్ రెడ్డి, మేడి పుష్పలత శంకర్, నార్కట్‌పల్లి సెక్టార్ సూపర్‌వైజర్ సరిత, సిడిపిఒ ఆగ అస్రల అంజుమ్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన సన్మానం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త*

గత కొదినద రోజులుగా పోరాటం చేసునతన్న వీఆర్ఏల రెగ్యులరైజ్ సమస్యను పరిష్కరించేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన జీఒను జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తమకు సహకరించిన నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు మండల వీఆర్ఏలు ఘన సన్మానం చేశారు.తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీఒ ను జారీ చేసినందుకు జీవితాంతం రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షుడు బొల్లెద్దు లింగస్వామి, రవీందర్, జాని, అశోక్, వెంకటరమణ, ఫనికృష్ణ, నర్సింహ్మా, లతీఫ్, మల్లయ్య, నర్సయ్య, ఎల్లయ్య, కృష్ణవేణి, కల్పన, ఇందిర, రజిత, అవంతి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జిపి కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- బెదిరింపులతో ఉద్యమాలు ఆపలేరు**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పీఆర్‌సి జివో 60 ప్రకారం రూ.19వేలు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కనగల్ మండలకేంద్రం ఫంక్షన్‌హాల్‌లో గ్రామ పంచాయితీ కార్మికుల నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జివోనెం.60ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు



పరిష్కరించాలని పంచాయితీరాజ్ కమీషనర్, కలెక్టర్, డిపిఒ, ఎంపిడిఒ, పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్‌లకు వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదు కాబట్టి జూలై 6నుంచి సమ్మెలోకి వెళ్లాలరనా ్నరు. ప్రభుతా ్వనికి కార్మికుల మీద ఏమాత్రం చిత్తశుద్ది ఉన్నా జెఏసి రాష్ట్ర కమిటితో చర్చలు జరిపి పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు కొన్ని హక్కులు సాధించుకున్నారని వాటిని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మార్పులు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర చేస్తు న్నారని ఆరోపించారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుల సైదులు, కనగల్లు, తిప్పర్తి, నల్లగొండ, గుర్రంపోడు మ ండల కన్వీనర్లు బీమగాని గణేష్, పోలె సత్యనారాయణ, పగిడిమర్రి నర్సయ్య, తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష, కార్యదర్శులు మహిళ కన్వీనర్లు ఇరుగు ఎల్లేష్, జిల్లా విజయ్, కొంగల నర్సింహ, పాలడుగు చంద్రయ్య, కంచర్ల జానయ్య, కాశీమల్ల రాములు, ముర్సు మంజుల, సింగపంగ లింగమ్మ, నీల ఆంజనేయులు, బీమనపల్లి నాగమ్మ, సైదులు, శివ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## పర్మినెంట్ చేయాలి

**- మండలి చైర్మన్ గుత్తాకు జిల్లా హోంగార్డ్స్ వినతి**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త*



కానిస్టేబుళ్లతో సమానంగా ఉద్యోగం చేస్తున్న వారిని కూడా పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత, ఆరోగ్యభద్రత,రిటైర్‌మెంట్ బెనిఫిట్ ్స కల్పించాలని నల్లగొండ హోంగార్డ్స్ బుధవారం నల్లగొండ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మర్యాదపూర్వ ్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. హోంగార్డుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రెగ్యులరైజ్ అయ్యేలా కృషి చేస్తానని గుత్తా సుఖేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# సంక్షేమ హాస్టల్స్ సమస్యల నిలయంగా మారాయి

**- పాలడుగు నాగార్జున, కెవిపిఎస్ నల్లగొండ జిల్లా**

**ప్రధాన కార్యదర్శి**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త*

నల ్లగొండ జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ సమస్యల నిలయాలుగా మారాయని, వసతులు కల్పించడంలో, నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో సంక్షేమ హాస ్టల్స్ లోపభూయిష్టంగా ఉనా ్నయని, ఆహార నాణ్యత లోపంగా ఉందని, వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఫ్యాన్లు తిరగడం లేదని, డెంగీ, మలేరియా, ఇతర విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. సంక్షేమ హాస్టల్స్ వార్డెన్లు సక్రమంగా రోజు హాజరైనప్పటికీ వసతులు కల్పించి నాణ్యమైన భోజనం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం విడనాడాలని అన్నారు. కిరాయి బిల్డింగ్‌ల్లో సరైన వసతులు లేవని



వేల రూపాయల కిరాయిలు ప్రభుత్వం చెల్లిస్తున్నప్పటికీ వసతులు లేవన్నారు. తక్షణమే వాటిపై సమగ్రంగా జిల్లా అధికారులు పరిశీలించి వసతులు కల ్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 1నుండి 10వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్‌లో సర్వేలు నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, జిల్లా కమిటి సభ్యులు తక్కెళ్లపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

**సిడిపిఓ చంద్రకళ**

*వేములపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త*



తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ అన్నారు. వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్స వాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 1 నుంచి 8వ తారీఖు వరకు నిర్వహించే తల్లిపాల వారోత్స వాలను ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించి బాలింతలకు తల్లిపాల వల్ల బిడ్డలకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, పోషణ అభియాన్ రమణి, అంగన్వాడీ టీచర్ రోజా ఆశ లక్ష్మీతోపాటు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని శెట్టిపాలెం గ్రామపంచాయితీ పరిధిలోని ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రం 2 ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహించి బాలింతలకు ముర్రుపాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.రోహిత్‌రెడ్డి అంగన్వాడీ టీచర్ నక్క సుభద్ర ఎఎన్ఎం ప్రమీల, ఆశావర్కర్లు యూస్నీ, నాగమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు కెసిఆర్

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,2ఆగష్టు,(ప్రభావాతవార్త):*



ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఆర్టీసి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన మహానుభావుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధ వారం పట్టణంలోని విష్ణు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఆర్టీసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాకముందు దుర్భరంగా ఉన్న ఆర్టీసిని ప్రగతి పథంలో పయనించేలా చేశారని, ఇప్పుడు ప్రభుత్వంలో విలీనం చేయడంవల్ల కార్మికులతో పాటు ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల వలె అన్ని బెనిఫిట్స్ కలుగుతాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న ఈ నిర్ణయం 43వేల కుటుంబాలకు భరోసా దక్కు తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని సిఎం కెసిఆర్‌లా పట్టించుకున్న నాయకుడు లేడన్నారు.ఎంతో ముందు చూపున్న కెసిఆర్ దేశానికి నేతగా, భావిభారత ప్రధానిగా ఎదుగుతారని కొనియాడారు.ముఖ్యమంత్రి తీసుకున్న గొప్ప నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఇలాంటి నిర్ణయం మరెవరి వల్ల సాధ్యం కాదని, కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడికే సాధ్య మన్నారు. ఈ సమావేశంలో ఎంపిపిలు మాధవరం సునీత జనార్ధన్‌రావు వంగాల ప్రతాప్‌రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకనాల వెంకటరెడ్డి, యుగంధర్‌రెడ్డి, ముక్కమల బాలయ్య, వల్లపురెడ్డి ,ఆర్టీసి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాదలను భరించలేక లారీ ఓనర్ ఆత్మహత్య

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ పరిధిలోని నాగావారిగూడెంకు చెందిన మేకల వెంకటయ్య(32) మంగళవారం రాత్రి వ్యవసాయ భూమిలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగావారిగూడెంకు చెందిన మృతుడు మూడు లారీలను ఇఎంఐలతో కొనుగోలు చేశారు. హైద్రాబాద్‌లో నివాసం ఉంటూ లారీలను పడుపుకుంటూ జీవనం సాగించేవారు. లారీ దిగబడిందని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన మృతుడు వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా గత కొంత కాలంగా లారీల ఇఎంఐలు చెల్లించలేక, కుటుంబ పోషణ భారంగా మారడంతో తీవ్ర మానసిక ఆందోళనకు గురై వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని భార్య నవ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## కండ్ల కలకలపై అవగాహన

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని కెజిబివి స్కూల్, సర్వేల్ గురుకుల పాఠశాలలో బుధవారం కండ్ల కలకలపై అవగాహన సదస్సు నిర్వహించి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటికి సంబం ధించిన చుక్కల మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డా॥జ్యోతిదేవి, పాఠశాల ప్రిన్సిపల్ శివరంజనీ, సర్వేల్ ఆరోగ్య ఉప కేంద్ర డా॥శారద, ఆరోగ్య కార్యకర్తలు మేరి, ముత్యాలు, ఆశా కార్యకర్తలు సరిత, ఉమారాణి, సుగుణ తదితరులున్నారు.

# తల్లి పాలు బిడ్డకు అమృతం

## జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్





చిట్యాల రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త

తల్లి పాలు బిడ్డకు అమృతం అని, పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు అందించడంతో వ్యాధినిరోధకంకగా పని చేస్తుందని జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్ పేరొ న్నారు. మండలంలోని ఉరుమడ్ల, వెలిమినేడు, ఏపూర్, వట్టిమర్తి గ్రామాల్లో తల్లిపాల వారోత్స వాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉరుమడ్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు అందించడం ఎంతో శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, కార్యదర్శి వీర సోమయ్య, వార్డు సభ్యులు సాగర్ల వెంకన్న, రూపని రాజు, ఎఎన్ఎం పద్మ, అంగన్వాడీ టీచర్లు అంజమ్మ, లలిత, ధనమ్మ, ఆశా కార్యకర్తలు పుష్పలత, పద్మ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

### వెలిమినేడులో...

మండలంలోని వెలిమినేడు గ్రామంలో తల్లిపాల వారోత్స వాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు గ్రామంలో గర్భిణీలు, కిషోర బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గర్భిణీ, బాలింతలు, చిన్నారులతో సమావేశమై తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆరోగ్య కరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయన్నారు. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీగా ఉన్నప్పటి నుండి పోషక విలువలు ఉన్న గ్రుడ్లు, చేపలు, పాలు, తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అండాలు, పైళ్ల పద్మ, సునీత, ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు పద్మ, జయసుధ, స్వప్న ఉన్నారు.

### ఏపూర్లో...

ఏపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్స వాలను స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్గౌడ్ పాల్గొని మాట్లాడారు. తల్లి పాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ పారిజాత, ఉపాధ్యా యులు దయాకర్, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ తదితరులు పాల్గొన్నారు.

### వట్టిమర్తిలో...

వట్టిమర్తి గ్రామంలో తల్లిపాల వారోత్స వాల సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు గ్రామంలో గర్భిణీలు, కిషోర బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ డాక్టర్ స్రవంతి ముఖ్య అతిధిగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి మాట్లాడారు. నవజాత శిశువుకు కావాల్సి న అన్ని రకాల పోషకాలు, తల్లి పాలలో ఉంటాయని, పిల్లలకు అలర్జీ, జబ్బులు, ఊబకాయం రాకుండా తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పుష్పలత, వార్డు సభ్యులు రాములమ్మ, అంగన్వాడీ టీచర్లు ఇందిర, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యబాధితులకు బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహకారం చేయడం హర్షనీయం

## : ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి



**నకిరేకల్,ఆగస్ట్ 2 ప్రభాతవార్త :** అనారోగ్య బాధితులకు బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందజేయడం హర్షనీమని ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి అన్నారు. నకిరేకల్లోని ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాది. గ్రస్తులకు అందజేస్తున్న న్యూట్రిషన్ కిట్ల పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్య వంతులవ్వాలన్నారు. బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు పేదలకు, అనారోగ్యబాధితులకు సేవా కార్యక్రమాలు చేయ డం గొప్పవిషయం అన్నారు. బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు మాట్లాడుతూ క్షయవ్యాధిగ్రస్తులు పూర్తిగా వ్యాధి తగ్గిపోయేంత వరకు పౌష్టికాహారం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మపురం గ్రామ సర్పంచ్ మాలె పవన్రెడ్డి, ఒగోడు, తాటికల్, పాలెం ఎంపిటిసిలు లోడె సాగర్, గాదగోని శ్రీలత, యాస్మిన్, వైద్యాధికారి యోగస్వి, సిహెచ్వోలు రవి, చారి, సూపర్వైజర్ వెంకన్న ఉన్నారు.

# ప్రారంభమైన తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం



చిట్యాల, ఆగస్టు 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మౌళిక భాషా, గణిత సామర్ధ్యాల సాధన తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమైంది. ప్రధానో పాధ్యాయురాలు గోగికార్ మాధవి, సిహెచ్. నర్సింహరావుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉన్న చిట్యాల, గుండ్రాంపల్లి కాంప్లెక్స్ ల పరిధిలోని ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యా యులకు సంయుక్తంగా మొదటి రోజు తెలుగు భాష మీద శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ నెల 8వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కరోనా లాక్డౌన్ సమయంలో పాఠశాలలు గరిష్ట కాలం మూతపడడంతో గతంలో తెలంగాణ ప్రభుత్వం ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం నిర్వహించడంతో విద్యార్థుల విద్యా ప్రగతి సామర్థ్యం పెరగడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మరోసారి ప్రతిష్టాత్మకంగా తొలిమెట్టు పేరుతో ఇప్పుడు మరోసారి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధికారులు టి. వెంకటేశ్వరరెడ్డి, పి. సరితలు సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, గుండ్రాంపల్లి కాంప్లెక్స్ ల ఆర్పిలు యాదయ్య, అశోక్రెడ్డిలతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్గా దశరథ

చిట్యాల, ఆగస్టు 2 ప్రభాతవార్త



చిట్యాల మండల నూతన తహసీల్దార్గా జి. దశరథ బుధవారం భాద్యతలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల తహసీల్దార్గా విధులు నిర్వహిసు ్తన్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా చిట్యాల తహసీల్దార్గా భాద్యతలు చేపట్టారు. గతంలో చిట్యాల తహసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న జక్కర్తి శ్రీనివాసులు సూర్యాపేట జిల్లాకు బదిలీ అయ్యారు.

# బిఆర్ఎస్ హయాంలోనే పల్లెల అభివృద్ధి

చిట్యాల రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త



రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండల పరిధిలోని వనిపాకల గ్రామ పరిధిలోని గుమ్మల్లబావిలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని ఎన్నో అభివృద్ధి పనులను సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో తొమ్మిదిన్నరేళ్లలో చేపట్టినట్లు తెలి పారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ముచ్చటగా మూడవసారి అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, నాయకులు కర్నాటి ఉప్పల్రెడ్డి, మేడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేలపట్లలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నిధులతో సిసి రోడ్లు నిర్మాణం

చౌటుప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త

జుగ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాన్న లక్ష్యంతో నిధులు మంజూరు చేసిటన్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి తెలిపారు. తన సిడిపి నిధులు రూ.5 లక్షలతో నేలపట్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల కోసం కేటాయించగా చేపట్టిన పనులను బుధవరం మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములతో కలిసి ప్రారంభించారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు తనవంతు సహాయంగా నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు వేణు, ఎంపిటిసి తడక పారిజాత మోహన్, ఉప సర ంపచు రంగం అంబాయిలు కేశవులు, సింగిల్విండో డైరెక్టర్ పబ్బతి వెంకటేశం, కార్యదర్శి బ్రాణ్మణి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.



# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే పంజాల రామాంజనేయులుగౌడ్

బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త



రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేమనని భువనగిరి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ అన్నారు. వలిగొండ పట్టణానికి చెందిన 60 మంది కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతా ్నక్ ప్రమోద్కుమార్, గోద శ్రీనివాస్గౌడ్, వలిగొండ జెడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, పసుబ శ్రీనివాస్రావు, కందాల రామకృష్ణారెడ్డి, బడుగు సత్యనారాయణ, పబ్బు శ్రీనివాస్గౌడ్, పొటోళ్ల శ్యామ్గౌడ్, పంజాల వెంకటేశం, గోళి నరేందర్రెడ్డి, టంటం భార్గవ్, యుగేందర్రెడ్డి, పంజాల రమేష్, బెలిజాల శ్రీనివాస్, బద్దం సంజీవరెడ్డి తదతరులున్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహుని సన్నిధిలో బీసీ కమీషనర్ చైర్మన్ వకుళాభరణం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహుని సన్నిధిలో మధురానుభూతి ఇచ్చిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. తమ ఇలవేల్పు అయిన స్వామివారిని దర్శించుకుని వారి పరమ పవిత్రమైన సన్నిధిలో గడిపే అవకాశం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు కలియుగ ప్రత్యక్ష దైవం, తెలంగాణ ప్రజల కొంగు బంగారం, ఇలవేల్పు అయిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని డా.వకుళాభరణం మోహన్‌రావు, కుటుంబసమేతంగా, బంధుమిత్రులతో కలిసి దర్శించుకున్నారు. శ్రీస్వామి వారి సన్నిధిలో కొంతసేపు గడిపారు. ఇందులో భాగంగా ఆయన వెంట జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి, దివ్యడైమండ్స్ అధినేత మహేంద్ర బాబు, అయాన్, అనిల్ చింత వివిధ సంఘాల ప్రతినిధులు పులిపాటి శ్రీనివాస్, భోజరాజ్, తదితరులు అన్నారు. కృష్ణశిలతో యాదాద్రిని పునఃనిర్మాణం చేసిన సీఎం కేసీఆర్ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించుకున్నారని అన్నారు. ఆధునిక భారతదేశ చరిత్రలో ప్రభుత్వం ఇంతటి మహాకార్యం తలపెట్టడం ఎక్కడ జరగలేదని అన్నారు. గత నెల రెండవ తేదీ నుండి 25వ తేదీ వరకు డా.వకుళాభరణం అమెరికా పర్యటించి వచ్చిన విషయం తెలిసిందే. అక్కడ జరిగిన తానా మహాసభలలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ ఏడాదికి గాను తానా డా.వకుళాభరణం స్వామివారిని దర్శించుకోవడానికి బుధవారం కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో యాదాద్రి చేరుకున్నారు. ఆయన రాక సందర్భంగా జిల్లా పరిపాలన అధికారులు ఆర్డీవో అమరేందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, రెవెన్యూ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. దర్శనం సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ రాజన్‌బాబు ఆధ్వర్యంలో అర్చకస్వాములు, వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.




## ఆలేరు నియోజకవర్గానికి నూతనంగా మూడు అంబులెన్స్‌లు మంజూరు



రిబ్బన్ కట్ చేసి అంబులెన్స్‌లు ప్రారంభించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ఆలేరు నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు నూతన అంబులెన్సులు మంజూరయ్యారు. వీటిని బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. తెలంగాణలో పాలన దినదినాభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలోని అన్ని శాఖలలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుందని, అందులో భాగంగానే వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల దగ్గరకే వైద్య సేవలు అనే గొప్ప కార్యక్రమాన్ని ఎంచుకుని రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కాకుండా ఉపకేంద్రాలకు కూడా డాక్టర్లను నియమిస్తూ ఉప కేంద్రం కూడా నిధులు మంజూరు చేస్తూ ఉప కేంద్రాలకు సొంతంగా భవనాలు ఉండాలని ఆలోచించి అందులో భాగంగా ఆలేరునియోజకవర్గానికి 34 ఉపకేంద్రాలను మంజూరు చేయడం ఒక్కో ఉపకేంద్రానికి రూ.20లక్షలు మంజూరు చేయడం కాకుండా వైద్యులను కూడా అక్కడ నియమిస్తూ ప్రజలకు దగ్గరగా వైద్య సదుపాయాలు ఉండేలా చేస్తూ ఎక్కడైతే అంబులెన్స్‌లు తక్కువ ఉన్నాయో అక్కడ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు ప్రకటించారని అన్నారు. దానికి అనుగుణంగా ఒక్క రోజు వ్యవధిలోనే ఆలేరు నియోజకవర్గానికి మూడు కొత్త అంబులెన్స్‌లు మంజూరు చేస్తూ అందులో ఒక అంబులెన్స్ బొమ్మలరామారం, మరొకటి తుర్కపల్లి, మరొకటి ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు రిపోర్టు చేస్తున్న సందర్భంగా ఆ మూడు అంబులెన్స్‌లను యాదగిరిగుట్టలో ప్రారంభించారు. వాటితో పాటు అమ్మవడి అని 102 వాహనాన్ని కూడా ప్రారంభించారు. ఈ వాహనం అమ్మాయి గర్భావతిగా ఉన్నప్పుడు నుండి పురుడు పోసుకునే వరకు కూడా కావాల్సిన సేవలను అందించడానికి ఈ 102 వాహనం ఉపయోగపడుతుందని, ప్రతి చెకప్‌కు ఈ వాహనాన్ని ఉపయోగించుకోవడానికి ఆశా వర్కర్లు ద్వారా పేరు నమోదు చేసుకుంటే ఏ గూడెంలో ఉన్న ఏ తండాలో ఉన్న అర్ధరాత్రి అపరాత్రి అనకుండా ఆ మహిళకు పురిటి నొప్పులు వచ్చినా గాని ఈ 102 నెంబర్‌కు తన ఫోన్ ఉండి ఫోన్ చేసిన వెంటనే ఆ ఇంటికి చేరుకుని ఉచితంగా సేవలందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి సుఖ ప్రసవం అయ్యేలా సహకరించే విధంగా ఈ రోజు గొప్పగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రి, మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.



## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్



సూర్యాపేట, జనవరి 01,ప్రభాతవార్త : బుధవారం సూర్యాపేట కలెక్టర్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు దేవాదుల ప్రాజెక్టు-6 కాలువల కొరకు రైతుల వద్ద నుండి భూసేకరణ కోరకై రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు, ప్యాకేజ్ -6 కెనాల్స్ భూసేకరణ కొరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి మండలం లో గల ఐదు గ్రామాలలో తిరుమలగిరి, మాలిపురం ,నందాపురం, అనంతారం ,తొండ గ్రామాలలో 204 ఎకరాలు భూసేకరణ కొరకు అధికారులతో చర్చించారు. భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరబ్రహ్మ చారి ,ఇరిగేషన్ ఎస్సీ సుధీర్, ఈఈ ప్రవీణ్ తాసిల్దార్, రమణారెడ్డి, కలెక్టరేట్ సూపరిడెంట్ హేమమాలిని, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి : ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 1 : కేసీఆర్ నేతృత్వంలో మంత్రులు, కేటీఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో హాలియా మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 2, 12 వార్డులలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో పాలించిన కాంగ్రెస్ నాయకులు ఎన్నడూ హాలియాను మున్సిపాలిటీ చేయడానికి కానీ, అభివృద్ధి గురించి కినీ పట్టించు కోలేదన్నారు. నేడు హాలియా పట్టణంలో వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, మినీ స్టేడియం, డిగ్రీ కళాశాల తదితర అభివృద్ధిదతో మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, యడవల్లి మహేందర్‌రెడ్డి, వెంపటి శంకరయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, నల్లగొండ సుధాకర్, రామలింగయ్య, నల్లబోతు వెంకటయ్య, కేశ శంకర్, ఎన్నమల్ల సత్యం, దోరేపల్లి వెంకన్న, సురభి రాంబాబు, చాపల సైదులు, చెన్ను డొనిమిక్, అన్వర్, రామలింగయ్య, బందిలి సైదులు, మట్టారెడ్డి, సైదులు, షకీల్, జానకిరాములు, మారయ్య, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ బాధ్యతలు స్వీకరణ: ప్రకాష్‌రావు

మోతె, ఆగస్టు 2, ప్రభాతవార్త:



మండల నూతన తహసిల్దార్‌గా యన్.టీ ప్రకాష్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హుజూర్‌నగర్ ఆర్డిఓ ఆఫీస్‌లో డిఏఓగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రెవిన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సూరయ్య, ఆర్ఐ మన్సూర్ అలీ, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్‌రావు



నిడమనూరు,ప్రభాతవార్త : నిడమ నూరు నూతన ఎస్ఐగా జె. వేణుగోపాల్‌రావు బుధవారం స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన శోభన్‌బాబు బదిలీపై హాలియాకు వెళ్ళడంతో ఆయన స్థానంలో నల్లగొండ సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో పనిచేసిన వేణుగోపాల్‌రావు నిడమనూరు ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ శ్రీధర్



నిడమనూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త : మండల తహసీల్దార్‌గా ఎం. శ్రీధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ప్రమీల ఎన్నికల సందర్భంగా చేపట్టిన బదిలీల్లో నాగర్‌కర్నూలు జిల్లాకు బదిలీ కాగా ఆమె స్థానంలో వికారాబాద్ జిల్లా నుండి శ్రీధర్ నిడమనూరు తహసీల్దార్‌గా విచ్చేశారు. ఈ సంద్భంగా కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

# పంతంగి టోల్‌గేట్ వద్ద అంతరాష్ట్ర గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్టు








**చౌటుప్పల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మంగళవారం రాత్రి వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో మహారాష్ట్రకు చెందిన ఎంహెచ్ 25 టి 1027 ఇన్నోవా కారులో నిషేధిత 4 కిలోల గంజాయిని తరలిసు_ అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రకు చెందిన ఎ1 నిందితుడు జాపర్ ఎపిలోని సిలేరులో గంజాయి సరఫరా దారులతో మంచి పరిచయం కలిగి ఉన్నాడు. గంజాయి వ్యాపారం చేస్తూ సులభంగా డబ్బులు సంపాదించాన్న చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. అక్కడే 50 కిలోల గంజాను కొనుగోలు చేసి ఎ-2 నిందితుడు గజ్‌గెట్ ప్రమోద్(26), ఎ-3 నిందితుడు జాదవ్ అజినాథ్(30)లకు 2 కిలోల చొప్పున రెండు ప్యాకెట్లు(4 కిలోల)ను ఎ-2 నిందితుడు గజ్‌గెట్ ప్రమోద్(26), ఎ-3 నిందితుడు జాదవ్ అజినాథ్(30)లు పరిచయం అయ్యారు. నిషేధిత గంజాయిని సిలేరులో కొనుగోలు చేసి సోలాపూర్‌కు తరలిస్తున్న క్రమంలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమచారం మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో సదరు వాహనంలో 4 కిలోల గంజా లభించినట్లు తెలిపారు. గంజాతో పాటు వచ్చిన ఎ-2,ఎ-3 నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి కారు, రెండు సెల్‌ఫోన్లు, రూ.15 వేల నగదును స్వాదీనం చేసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు సిఐ దేవేందర్ తెలిపారు. రాచకొండ సిపి డిఎస్.చౌహాన్ ఆదేశాల మేరకు డిసిపి రాజేష్ చ ంద్ర, చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్యల మార్గదర్శకంలో ట్రైనీ ఐపిఎస్ శివం ఉపాధ్యాయల ఆద్వర్యంలో కేసు ధర్యాప్తు జరుపతున్నట్లు ఆయన తెలిపారు.

## క్షేత్రస్థాయిలో సర్వేయర్లు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి: అధనపు కలెక్టర్ జే. శ్రీనివాస్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** క్షేత్రస్థాయిలో సర్వేయర్లు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అధనపు కలెక్టర్ (రెవిన్యూ) జే. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం తన చాంబర్‌లో ఆర్డీవోలు, సర్వే ల్యాండ్ రికార్డ్సు అధికారులు, సర్వేయర్లు, డిఆర్‌డిఓ, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 306 గ్రామ పంచాయతీలలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు స్థలాల కేటాయింపు పెండింగ్‌లో ఉండడంపై సర్వేయర్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల వారిగా ఎందుకు పెండింగ్‌లు ఉన్నాయో తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందరూ సర్వేయర్లు పెండింగ్ లీస్టులో ఉన్న గ్రామ పంచాయతీలలో సర్వేను ఎమ్మార్వోలు, ఎంపిడివోల సహకాంతో పూర్తి చేసి నివేదికలను సర్వే ల్యాండ్ రికార్డ్సు ఏడికి సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి ప్రజల నుండి భూ సర్వేకు సంబంధించిన సమస్యలపై ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయి. కావున ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి 15రోజులలోగా వచ్చిన దరఖాస్తుకు సబందించిన సర్వే పూర్తి చేసి రిపోర్టులను సర్వే ల్యాండ్ రికార్డ్సు ఏడికి వెంటనే పంపించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు రవి, చెన్నయన్య, రాములు, సర్వే ల్యాండ్ రికార్డ్సు ఏడి శ్రీనివాస్, డిఆర్‌డిఓ కాళిందిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీఠ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి





నూతన అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ల

**బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** జుప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంకు మంజూరు చేసిన నూతన 108,102 అంబులెన్స్ వాహనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబులెన ్సలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయన్నారుే. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఎంహెచ్ఓ సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, వైద్యాధికాఇరి యాదగిరి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గూప్త, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, ఉప సర్పంచు దస్తగిరి, నాయకులు టంటం భార్గవ్, రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, నారగోని మహేష్, ఎంఇఓ శ్రీనివాస్, 108 ఈఎంటి రవికుమార్, పైలెట్ రాఘవేంద్ర, 102 కెప్టెన్ మల్లేశం తదితరులున్నారు. అనతంరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. చెరువు అలుగుపోయడంతో అలుగు వద్ద పరిస్థితిని సమీక్షించారు.

## జాతీయ నులి పరుగుల నిర్మూలన దినం విజయవంతం చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నేడు నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినంను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కొండల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం సందర్భంగా జిల్లాలో ఉన్న 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను నమిలి మింగించాలని కోరారు. నేడు ఆగస్టు 3న జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ నందు ఒకటవ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి అల్బెండజోల్ మాత్రను నమిలి మిగించాలని 1నుండి 2 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి సగం మాత్ర, 2 నుండి 3 సంవత్సరాల వయస్సు గల వారికి నీటితో కలిపి పూర్తి మాత్రను, మిగిలిన వయస్సు గల వారికి పూర్తి అల్బెండజోల్ మాత్ర (400 యం.జి)ని వేయాలని, ఈ మాత్ర సురక్షితమైనదని, ఎలాంటి సమస్యలు తలెత్తవు అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లాలోని 3,88,222 మంది పిల్లలకు మాత్రలు అందించుటకు 4,49,000 అల్బెండజోల్ మాత్రలను అందించుటకు సిద్దంగా ఉంచామన్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి అబ్దుల్ జమీర్ మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందని రక్తహీనత, చదువుపై శ్రద్ద తగ్గడం, చిరాకు, మతి మరుపు లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. నులి పురుగుల సంక్రమణ వ్యాప్తిని నిరోధించటానికి, పరిసరాల పరిశుభ్రత పాదరక్షలు ధరించుట, మురుగుదొడ్డి వాడుట, చేతులను శుభ్రంగా కడగడం, పండ్లను, కూరగాయలను కడుగుట, ఆహారంపై మూతను ఉంచుట, పరిశుభ్రమైన నీరును త్రాగుట, గోర్లను చిన్నవిగా ఉంచుకొనుట చేయాలన్నారు.

### ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ప్రచారకర్తలు..

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి

మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



**మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త :** దేశానికి దిక్సూచిలా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్న పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులే ప్రచారకర్తలుగా వ్యవహరించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 283 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ద్వారా మిర్యాలగూడ పట్టణం, మండల వ్యాప్తంగా 177 మందికి, వేములపల్లి-21, మాడ్గులపల్లి-11, దామరచర్ల-57, అడవిదేవులపల్లి-17 మందికి మంజూరైన రూ.2 కోట్ల 83లక్షల 32వేల 828 రూపాయల విలువ గల చెక్కులను బుధవారం స్థానిక ఎఆర్‌సి గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే ఎమ్మెల్యే భాస్కర్‌రావు, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి లబ్దిదారులకు చెక్కుల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేస్తున్నామని, ఈ పథకాలపై లబ్దిదారులు చర్చ జరపాలన్నారు. మిషన్ భగీరథ, 24గంటల నిరంతర ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, కెసిఅర్ కిట్లు, పేదలకు మెరుగైన, నాణ్యమైన ప్రభుత్వ వైద్యం తదితర పథకాలను అందిస్తున్న కెసిఅర్ ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఎంవైస్ వైస్‌చైర్మన్ నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), ఎఎంసి చైర్మన్ బుచ్చయ్య(సంపత్), వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎఎంసి డైరెక్టర్ పాపారావు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, బాబయ్య, మోసిన్‌అలీ, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపిపిలు నందిని, పోకల శ్రీవిద్యరాజు, బాలాజీనాయక్, జడ్‌పిటిసిలు సేవ్యానాయక్, లలితాహతిరాం, బిఆర్ఎస్ నాయకులు ఎండి యూసుఫ్, పట్టణ కౌన్సిలర్లు, అయా గ్రామాల సర్పంచులు బోగబోయిన రాజుయాదవ్, శంకర్‌నాయక్, సైదానాయక్, భాణావత్ లలితాసక్రునాయక్, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**డిండి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

మండలకేంద్రానికి చెందిన రహమత్ అనే వ్యక్తి మృతిచెందడంతో డిండికి చెందిన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాగా డిండికి చెందిన 28మంది సభ్యులతో ఏర్పాటైన చేయూత ఫౌండేషన్ నిరుపేదలు మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్, పొట్టబత్తిని వెంకటేశ్, నూనె జనార్దన్, కొట్ర మధు, కొంపల్లి వేణుగోపాల్, దుబ్బ రవి, గౌస్, గుర్రం శేఖర్, పులిజాల రమేష్, మునగపాటి శ్రీను, కాసుల ద్రోణాచారి, చింతపల్లి నరేష్, బికుమండ్ల రంగయ్య, కటికర్ల లింగమయ్య, పొలం శ్రీను, బుషిపాక గోవర్ధన్, మల్లేశ్, నూకం అంజనేయులు, అలి వెల్డింగ్, మహేష్, సింకారు సైదా పాల్గొన్నారు.

# మన ఊరు-మనబడి పనులను వేగవంతం చేయాలి

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మన ఊరు-మనబడి పథకం పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ పట్టణ కార్యదర్శి జగన్‌నాయక్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ స్కూల్ నూతన భవనం, ప్రహరీ, వంటగది నిర్మాణానికి రూ.66లక్షలు ప్రకటించిన ప్రభుత్వం పనులు ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. పాఠశాలలో బ్లాక్‌బోర్డు, కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే



పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పాఠ్యపుస్తకాలు, డ్రెస్‌లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనక, వంశీ, సంపత్, క్రాంతి, కావ్య, హేమ, స్వాతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

ఆత్మకూర్ఎస్, ఆగస్టు 2, ప్రభాతవార్త:

వ్యవసాయశాఖ 6వ విడత రైతుబీమా పథకానికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం వచ్చి ఇంతకుముందు దరఖాస్తు చేసుకొని రైతులు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాధికారి దివ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తుకు చివరితేదీ 05 ఆగస్టు. పట్టాదారు పాసు పుస్తకము లేదా ధరణిలో డిజిటల్ సంతకం అయి 18 జూన్ 2023వ తేదీ వరకు వచ్చిన రైతులు మాత్రమే ఈ రైతుబీమాకి అర్హులు అని తెలిపారు. రైతుబీమా చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు, దరఖాస్తు పారం, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, రైతు పట్టాదారు పాసుపుస్తకం, లేదా 18 జూన్ 2023వ తేదీ వరకు డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పేపర్, నామిని మైనర్ అయితే అప్పాయింటి మేజర్ అయ్యి 18 సంవత్సరాలు నిండి ఉండాలి. 14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 తేదీ మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతుబీమాకి అర్హులు. ఆధార్‌కార్డు ప్రకారం 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బీమా చేసుకునే రైతు నేరుగా వ్యవసాయ విస్తరణ అధికారి దరఖాస్తు ఇవ్వాలని కోరారు. అలాగే ఇంతకుముందు రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్‌కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినిని మార్చలనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

## సూర్యపేట జిల్లాలో 9 నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త

సూర్యపేట జిల్లాలో 9 నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఐదు నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటుకుఅధికారులు ప్రతిపాదనలు పంపారు. నేరేడుచర్ల మండలంలో జానల్‌దిన్నె, లాల్‌లక్ష్మీపురం, గరిడేపల్లి మండలంలో కొండాయిగూడెం, మేళ్లచెరువు మండలంలోదుబ్బతండా, జగ్గుతండాలను నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపగా ఇప్పటివరకు నేరేడుచర్ల మండలంలో 17 గ్రామ పంచాయితీలు ఉండగా ఈ రెండు గ్రామాలు గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేస్తే మండలంలో 19 గ్రామ పంచాయితీలు ఉంటాయి.

# బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ప్రభుత్వ విఫ్, శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో టీ.రేపాకకు చెందిన జీగరి మల్లయ్యకి రూ.1,50,000 ఎల్ఓసీ, మూల సాయిలుకి 17,500, పోతిరెడ్డిపల్లికి చెందిన మక్తాల కేతమ్మకి రూ.25,000, పల్లెర్లకి చెందిన వంగపల్లి వెంకటయ్యకి రూ.25వేలు, ఎన్.యాదిరెడ్డికి రూ.60వేలు, లింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఎర్ర ఎల్లారెడ్డికి రూ.25వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ తెలంగాణలో పార్టీలకు అతీతంగా పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవినిలా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, గడ్డమీది రమేష్ గౌడ్, సర్పంచులు ఏనుత్తుల ప్రమీల రాములు, నాయిని నర్సింహారెడ్డి, గణగాని



మాధవి మల్లేష్ గౌడ్, మండల నాయకులు సోలిపురం రారెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గంధమల్ల శివశంకర్, యాస మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు యాస అంజిరెడ్డి, జక్క మల్లారెడ్డి, ఎర్ర సోమిరెడ్డి, నాయిని శశికల, యాదమల్లు, ఏనుతుల వంశీకృష్ణ, సోలిపురం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి కృష్ణ, ప్రచార కార్యదర్శి శేఖర్, కార్యవర్గ సభ్యులు వలుగుల ప్రశాంతి, బాలాజీ, మల్లేశం, సురేష్, చంద్రయ్య, వెంకటులు, బిక్షపతి, అనిత, సుగుణమ్మ, మంజుల, సుశీల, లక్ష్మీ, ఎల్లమ్మ, కరుణాకర్, లక్ష్మీరాజయ్య, కనకయ్య, ఆశీర్వాదం మల్లమ్మ, ఎల్లయ్య, గణేష్, బుచ్చా నాయక్, బచ్చు యాదమ్మ, పోచమ్మ, లక్ష్మ, మంగ, నరసింహులు, లక్ష్మయ్య, కనకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల పట్ల చిన్నచూపు తగదు

గుండాల, ప్రభాతవార్త :

కార్మిక సంఘాలు, సమ్మెల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని, వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను చర్చ ద్వారా పరిష్కరించాలని సీపీయం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గుండల మండల పరిషత్ కార్యాలయం ముందు 28 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ .. కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడం సరైంది కాదని వెంటనే జీపీ కార్మికుల డిమాండ్‌లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మండలంలోని ఉపాధ్యాయ, ఉద్యోగ కార్మిక సంఘాలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ నాయకులను చర్చల ద్వారా సమ్మెను పరిష్కరించాలని, వారిని వెంటనే విధుల్లోకి చేరేటట్లు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి సత్యనారాయణ, సీఐటీయూ తన పాటల ద్వారా కార్మికులను చైతన్య పరిచారు. రెట్టింపు ఉత్సాహంతో సమ్మె విజయవంతం అయ్యే వరకు కార్మికులకు నూతన ఒరవడితో పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. యువగాని గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శాఖాపురం శేఖర్, ఉపాధ్యక్షులు ఇటికాల వరుశురాములు, కోశాధికారి శ్రీనివాస్, అన్నెపర్తి గిరి, అనంతుల ప్రభాకర్, రామకృష్ణ, నర్సింహా, చారి, లక్ష్మీ, యాదమ్మ పాల్గొన్నారు.




# తల్లిపాలు బిడ్డకు అమృతం

తుంగపాడ్(మిర్యాలగూడరూరల్, 2 ప్రభాతవార్త)



తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ అధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి మొదలు ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు అందించాలన్నారు. తుంగపాడ్ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఇంటికి వెళ్లి పౌష్టికాహారం, ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యతతో పాటు ఆరోగ్య సూత్రాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నజీమాబేగం, ఎఎన్ఎం రెహనా, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, నాగమ్మ, ఆశాలు పేరమ్మ, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధులివ్వాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని హైద్రాబాద్‌లో కలిసి కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గ పరిధిలోని దెబ్బతిన్న రహదారులతో పాటు పెండింగ్ రహదారుల అభివృద్ధికి నిధుల తోడ్పాటు అందించాల్సిందిగా మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,2ఆగస్టు,ప్రభాతవార్త:



మండలంలోని లోక్యతండ గ్రామానికి చెందిన తేజావత్ హరినాయక్(42)బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి హరినాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు.మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. హరినాయక్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.చైర్మన్ వెంట సర్పంచులు ధనావత్ హనుమంతనాయక్, సుశీల్‌నాయక్ మాజీ సర్పంచ్ దన్ను నాయక్, కాంతారావు, బగ్గనాయక్, హనుమంతు, జాను, రాజు, లాలునాయక్,అంజి, దాసు,తదితరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయం ముందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామని, కల్లు గీత వృత్తిలో ఉపాధి - ప్రత్యామ్నాయ మార్గాలను ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. ఈ నెల 18 వరకు నిర ్వహించే బహుజన చక్రవర్తి సర్ధార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్స వాలను జయప్రదం చేయాలన్నారు. సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్స వాలు గత 20 సంవత్స రాలుగా కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్య ంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2016లో ఖిలాషపురం నుండి గోల్కొండ కోటకు రాష్ట్ర స్థాయి బస్సు యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. 2018లో పాప.న్న సందేశ యాత్ర నిర్వహించి ముగింపుగా వివిధ సామాజిక సంఘాల నాయకులను పిలిచి ఉప్పల్‌లో భారీ బహారంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. లాక్‌డౌన్‌లో సైతం 2020లో లక్ష మందితో ఆన్‌లైన్ బహిరంగ సభ నిర్వహించామన్నారు. బుధవారం బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి నుండి ప్రారంభమై 18న సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమరుల యాదిలో పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు తండ రమేష్, అబ్బగాని కాశయ్య, కారింగుల సైదమ్మ, బోడ పరశురాములు, బోడ సైదులు, కేసగాని లక్ష్మణబాబు, చామకూరి లింగయ్య, మామిడి వెంకన్న, చామకూరి సైదులు, చామకూరి మల్లయ్య, మామిడి సైదులు, దుర్గయ్య, రామలింగం, చనగాని వీరస్వామి, చెనగాని మల్లయ్య, మామిడి అయోధ్య, చామకూరి పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్ధులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్ధులకు దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర ్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022-23, 2023-24 విద్యా సంవత్స రంలో విద్యనభ్యసించడానికి నూర్జహాన్‌పేట, జల్మాల్‌కుంట, ఎల్లప్పకుంట, మోరసకుంట, గూడెపుకుంట తండాల నుండి ఆటోల ద్వారా విచ్చేసి రవాణా ఖర్చులకు ఇబ్బంది పడుతుండగా తన సొంత నిధుల నుండి రూ. 50 వేల విరాళాన్ని అందించి మాట్లాడారు. దాతల సహకారంతో విద్యార్ధులు ఉన్నతంగా చదివి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. మంచి హృదయంతో విద్యార్ధులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూ



రవాణా చార్జీలు రూ. 50 వేలు విరాళంగా అందించిన సర్పంచ్ బండి ధనమ్మ రామకృష్ణారెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, ప్రభాకర్, లింగయ్య, రాంబాబు, ఆరోగ్యమ్మ, సతీష్, శ్రీనివాస్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

### వరద భాదితులకు ఆర్ధిక సహాయం అందించాలి

ప్రభాతవార్త, సూర్యా పేట

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలు, వరదలతో అనేక జిల్లాల్లో ఇండ్లు, వ్యవసాయ పంటలతో పాటు సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన వారిని ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని పట ్టణాలు, మండల కేంద్రాల్లో విరాళాలను సేకరించడం జరుగుతుందని, ప్రజలంతా పెద్ద మనసు చేసుకుని ఆర్థిక సహాయాన్ని పార్టీ శ్రేణులకు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సి ంహారెడ్డి భవన్‌లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల మూలంగా వేలాది మంది ప్రజలు సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సి న భాద్యత మనందరిపై ఉందన్నారు. నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, వేల్పుల వెంకన్న, జిల్లేపల్లి నర్సి ంహారావు, ధనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత, చిన్నపంగ నరసయ్య, వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ మండల అధ్యక్షుడిగా భీంపంగు రాజు

పెన్‌పహాడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త



బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన భీమపంగు నాగరాజును నియమిస్తున్నట్లు సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు స్టాలిన్ అంబేద్కర్ బుధవారం తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శిగా కొండమీది బుచ్చిబాబును నియమించారు. తన ఎన్నికకు సహకరించిన అందరికీ నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని పెన్‌పహాడ్ మండలంలో గెలిపించే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌పి సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముత్యాల కిషన్, బిఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు దాసరి శ్రీను, జిల్లా నాయకులు దాసరి రాములు, నకిరేకంటి వెంకన్న, చెరుకుపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

పెన్‌పహాడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త



తల్లి పాలు పుట్టిన బిడ్డలకు శ్రేష్టమని జడ్పీటీసి మామిడి అనిత అంజయ్య అన్నారు. తల్లి పాల వారోత్స వాల్లో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులకు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ముర్రుపాలు అందించడం ద్వారా బిడ్డలకు ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. వారోత్స వాల్లో భాగంగా ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో తల్లిపాల వారోత్స వాలు నిర్వహించాలని తెలిపారు. ఈ వారోత్స వాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్, ఎపిఎం అజయ్‌నాయక్, డాక్టర్ స్రవంతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, అనిఫా, ఎంఎస్ అధ్యక్షురాలు మంజుల, అంగన్‌వాడీ కార్యకర్తలు ఊర్మిళ, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### 28వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త

తమ సమస్యల సాధనకై గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన దేశవ్యాప్త నిరవధిక సమ్మె బుధవారం 28వ రోజుకు చేరింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, కార్యదర్శి నకిరేకంటి నరసయ్య, విజయకుమార్, గోపాల్, శ్యాంసుందర్, నాగరాజు, వెంకటమ్మ, రజిత, వనజ, రమణ, మట్టయ్య, ఉపేందర్, సత్యం, సైదులు, నాగయ్య, ఏడుకొండలు, పాండురంగయ్య, సోమయ్య, భిక్షం, దూదియా తదితరులు పాల్గొన్నారు.




## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

మోతె, ఆగస్టు 2, ప్రభాతవార్త:



పుట్టిన గంటలోపే పిల్లలకు కన్నతల్లి ముర్రుపాలు తాపించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు మంగతాయి జ్యోతి అన్నారు. తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా మోతె మండల సమాఖ్య కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోతె ఎంపీడీఓ వెంకటాచారి ముఖ్యఅతిధులు పాల్గొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు మంగతాయి, జ్యోతి మాట్లాడుతూ పుట్టిన గంటలోపే పిల్లలకు ముర్రుపాలు తాగించాలని ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు మాత్రమే తాపాలని, ఎలాంటి ఆహారం ఇవ్వరాదన్నారు. ఆరు నెలల అనంతరం పాలతో పాటు పౌష్టికాహారం అందించవచ్చని పేర్కొన్నారు. పిల్లలకు రెండు సంవత్స రాల వరకు తల్లిపాలు ఇవ్వడంతో బలంగా పెరుగుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తల్లికి పాలు ఎక్కువ మోతాదులో రావాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచించారు. పిల్లలకు పాలిచ్చేటప్పుడు తల్లులు ఎలాంటి మెలకువలు పాటించాలో సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ బిందు, మండల సమాఖ్య అద్యక్షురాలు దోసపాటి రమణ, కార్యదర్శి సైదాబి, సీసీలు రామకృష్ణ, శ్రీనయ్య, అంగన్వాడి టీచర్లు పద్మ, పార్వతి, విఓఏలు మంగమ్మ, శాంత, యమున, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సమరభేరి సైకిల్ యాత్రను జయప్రదం చేయాలి:

ఆలేరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

ఈ నెల 5 నుండి 10 వరకు సమరభేరి సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అద్యక్ష కార్యదర్శి కందుల నాగరాజు, కాసుల సురేష్ అన్నారు. బుధవారం రోజున స్థానిక వీఆర్ కళాశాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని 21 ఎస్సీ హాస్టల్స్ 21, బీసీ హాస్టల్స్, 6 ఎస్టీ హాస్టల్స్, 12 గురుకులాలు 9 కేజీబీవీ స్కూల్స్ 152 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నవి సమస్యల వలయంలో సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని కనీసం సౌకర్యాలు లేక గురుకులాల్లో విద్యార్తులు కాలం ఎల్లదీస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు సంఖ్య తగ్గి మూతపడుతున్నాయన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేటీకరణ చేస్తూ విద్యను అంగట్లో సరుకుగా మారుస్తున్నారు. ఈ యాత్రకు మేధావులు విద్యార్థులు ప్రజాతంత్ర వాదులు, విద్యా శ్రేయోభిలాషులు అందరూ మద్దతిచ్చి సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు సౌమ్య, కళ్యాణి, సుష్మ సుమలత, రాజు, విక్రమ్, వెంకటేష్, కళ్యాణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను, అదనపు కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య

ఆలేరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:



యాద్రాది భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బదిలీ వెళ్లడంతో నూతనంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్‌గా వీరారెడ్డి బాధ్యతలు చేపడ్డడంతో బుధవారం రోజున ఆలేరు మున్సి పల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో ఘనస్వాగతం పలికి శుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలేరు మున్సి పల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీవీ పుటేజీలను అన్యమతస్తులకు చేరవేసినవారిపై చర్యలు తీసుకోవాలి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::**
యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జూన్ 28, 29 తేదల యొక్క సీసీ పుటేజీలను ఎస్పీఎఫ్‌లో పనిచేసే కానిస్టేబుల్ అహ్మద్ సేకరించి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహకార దర్శి తోట భానుప్రసాద్, మందిర అర్చక ప్రముఖ మదన్మోహన్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దేవాలయ గర్భగుడి దృశ్యాలను కూడా అన్యమతస్తులకు చేరవేడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఇట్టి సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా అధికారులు వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు కర్రె ప్రవీన్, చామ రవీందర్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ

**మోత్కూరు, ప్రభాతవార్త :**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. 1991 ఫిబ్రవరి 14న ఈ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, బిడ్డ పుట్టిన వెంటనే పాలు ఇవ్వడం ద్వారా కడుపులో ఉన్నటువంటి నల్లని పదార్థం వెంటనే బయటకు వస్తుందని, అది కడుపులో నుండి బయటకు రావడం వల్ల పుట్ట కామెర్లు రావని, ఆ నల్లని మట్టు అనేది 24 గంటల్లోపు బయటకు రాకపోతే కామర్లనేవి వస్తాయని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా ముర్రుపాలలో విటమిన్ ఏ, విటమిన్ బీ అధికంగా ఉంటాయని, ఈ విటమిన్ ఏ అన్నది బయట నుండి బ్యాక్టీరియాల్ వైరస్ లాంటివి బాడీలో బేబీ శరీరంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటాయని విటమిన్ బి అనేది బొడ్డు నుండి రక్తస్రావం అనేది జరగకుండా నిలివేయడానికి ఉపయోగపడుతుందని, కాబట్టి బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఈ రెండు లాభాలు అనేవి ఎక్కువగా ఉంటాయని, అందుకే ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.హేమంతకుమార్, సూపర్‌వైజర్ మంగమ్మ, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్‌ఏ వెంకన్న, ఏఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు ఎం.సునీత, భారతి, జయశ్రీ, నిర్మల, సరస్వతి, శశికళ, శోభా, సంగీతలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## గీత కార్మికులకు వృత్తి పెన్షన్ రూ.5వేలు ఇవ్వాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా గీతపనివారాల సంఘం ఆధ్వర్యంలో మోత్కూరు తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షులు చాపల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ.. చెట్టుపై నుండి పడిన వారికి గతంలో మాదిరిగానే శాశ్వత తాత్కాలిక దివ్యాంగులుగా గుర్తించుటకు ప్రభుత్వ సివిల్ సర్జన్ అసిస్టెంట్ సివిల్ సర్జన్‌ఇచ్చే విధానాన్ని పునఃరుద్ధరించాలని, మెడికల్ బోర్డు విధానం రద్దు చేయాలని, అదేవిధంగా ఎక్స్‌గ్రేషియా, మరణించిన వారి కుటుంబానికి, శాశ్వత దివ్యాంగులైన వారికి రూ.10లక్షలు పెంచాలని, తాత్కాలిక గాయాలపాలైన వారికి రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత వృత్తిదారులకు ఉచితంగా వాహనాలు మోపెడు బైకులు, వృత్తి పరికరాలు ఇవ్వాలని, అలాగే కల్లు గీత వృత్తి సంక్షేమ చట్టం తెచ్చి వృత్తిదారులకు ఇళ్ల స్థలాలు విద్యా, వైద్యం స్కాలర్‌షిప్‌లు అందించాలని బీసీ బంధు పథకం గీత వృత్తిదారులకు వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో మీరా పరిశ్రమలకు స్వాతంత్ర్య సమరయోధుడు బొమ్మగాని ధర్మభిక్షం పేరు పెట్టాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, ఉపాధ్యక్షులు మొదల కృష్ణ, కమిటీ సభ్యులు అన్నపు వెంకన్న, ఎడ్ల రామచంద్రం, బైరు భిక్షం, బైరు లింగయ్య, పులకరం మల్లేష్, మొదలయాకు అన్నపు శ్రీరాములు, మల్లెబోయిన అంజయ్య, గంగాదేవి, మహేష్, మల్లెబోయిన బుచ్చయ్య, మోరిగాల సోమయ్య, అన్నపుభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న రఘునాథపురం దీక్షలు



**రాజాపేట(ప్రభాతవార్త :**
రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామాల ప్రజల పరిపాలనాసౌలభ్యం మేరకు గెటిజ్ ను విడుదల చేయాలని కొరుతూ బుధవారం 358వ రోజు చుట్టుఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు యువకులు పెద్దలు ఉపసర్పంచ్ గంజి పాడు వల్లురిచిన్న పోచయ్య, బొమ్మనవీన్, గంధమల్ల వెంకటేశం, ఎలగందుల శ్రీనివాస్ మదూరిబాలయ్య, బల్లనరహరి, కటకం నగేష్, కటకం శివ, శ్యామలాభాస్కర్, కటకం ప్రశాంత్, గోళీ కిరణ్, కటకం గణేష్, గణపు నర్సింహులు, లెల్లెపాటి పాపిరెడ్డి, బల్ల బలరాజు, యం.డి.హుస్సేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, ఆడెపుశ్రీశైలం కొన్నసాగుతున్న రిలే నిరాహారదీకులు మండల ఏర్పాటే లక్ష్యంగా దీకలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస వసతులు కల్పించాలి: సిపిఎం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను పరిశీలించడం జరిగింది. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస వసతులు కూడా లేక 48 ప్లాట్లలో కేవలం 20 మంది మాత్రమే అందులో ఉంటున్నారని, వారు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపూర్ గణేష్, నరసింహ, లక్ష్మి, సోమయ్య, రాములు పాల్గొన్నారు.

## ఒంటి కాలిపై నిలుచుని జిపి కార్మికుల నిరసన

**రాజాపేట ప్రభాతవార్త:**
మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు 28వ రోజు సమ్మెలో భాగంగా ఒంటి కలుపై నిల్చొని నిరసన తెలిపారు. వారికి మద్దతుగా చల్లూరు గ్రామవాస్తవ్యులు బింగి కరుణాకర్ అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదాత బింగి కరుణాకర్‌కు దీక్ష చేస్తున్న వారి పక్షాన మరి యాకయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట నాగరాజు, కొల్లూరి నర్సింహ, పిట్టల ప్రభాకర్, మహమూద్ పాషా, ఏలూరు చంద్రయ్య, కోయ లక్ష్మి, వాంకొల్ల సమత, ముదుగుల నర్సమ్మ, నరపకా నర్సమ్మ, ఇటికల సుజాత, బుచ్చల సుగుణమ్మ, సుంకర సుగుణమ్మ, సాయిలు పాల్గొన్నారు.






## వలిగొండ పట్టణం నుండి కాంగ్రెస్‌లోకి భారీ వలసలు

**వలిగొండ, ప్రభాతవార్త :**



వలిగొండ పట్టణానికి చెందిన సుమారు వందమంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో వంజాల రామాంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అందరూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొత్నక్ ప్రమోద్‌కుమార్, కుసుభి, శ్రీనివాసరావు, గోద శ్రీనివాస్, పట్టోల్ల శ్యాం, తుమ్మల యుగేందర్‌రెడ్డి, పబ్బు శ్రీనివాస్, బదుగు సత్యనారాయణ, వాకిటి అనంతరెడ్డి, కందాల రామకృష్ణారెడ్డి, వంజాల రమేష్, బద్దం సంజీవరెడ్డి, బత్తిని శివ, మైసోళ్ల వినోద్, చిన్నపాక నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తల్లి తమ పిల్లలకు తల్లిపాలు త్రాగించాలి

**వలిగొండ, ప్రభాతవార్త :**



ప్రతి తల్లి తమ పిల్లకు తల్లిపాలు తాగించాలని వారి ఆరోగ్యానికై శ్రద్ధ వహించాలని డీహెచ్‌ఈలు నిఖిత, భార్గవి, మనీషాలు తల్లులకు సూచించారు. బుధవారం మండలం లోని లోతుకుంట అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కిశోర బాలికలకు అంగన్‌వాడీ టీచర్ రాచకొండ విజయ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సుకు వారు పాల్గొని మాట్లాడుతూ .. లింగం వివక్ష, విద్య, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ శివరంజని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వినతిపత్రం

**గుండాల, ప్రభాతవార్త :**
మండలంలో ఎంపీడీవో ఆఫీసు ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 28వ రోజు కొనసాగింది. దీనిలో భాగంగా కార్మికులు ర్యాలీగా అర్ధ నగ్నంగా వెళ్ళి మాజీ ఉప రాష్ట్రపతి బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వివిధ డిమాండ్‌లతో కూడుకున్న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇటిక్యాల పరుశురాములు మాట్లాడుతూ .. గత నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు సమ్మె వైపు చూడకపోవడం చాలా బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సేవ చేస్తున్న సిబ్బంది వెట్టి చాకిరికి గురవుతున్నా వారిని పట్టించుకునేవారు కరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో యమగాని గోపాల్, గిరి, రామకృష్ణ శ్రీను, ప్రభాకర్, రాములు, భాగ్యమ్మ, రేణుక, యాదమ్మ, మల్లయ్య, యాదయ్య, నర్సయ్య, మతిన్, ఎల్లయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ఎస్ పోరాట ఫలితమే నైట్‌హాల్ట్ బస్సు పునఃరుద్ధరణ

**మోత్కూరు, ప్రభాతవార్త :**



బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్ఎస్ఎస్) పోరాట ఫలితమే నల్లగొండ నుండి మోత్కూరుకు నైట్‌హాల్ట్ బస్సు పునఃరుద్ధరణ అయ్యిందని ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ బస్సు మంగళవారం సాయంత్రం 7.00 గంటలకు నల్గొండ నుండి బయలుదేరి నార్కట్‌పల్లికి 7.30కు వస్తుందని, అక్కడి నుండి మోత్కూరుకు 9 గంటలకు చేరుకుంటుందని వివరించారు. ఈ బస్సు సౌకర్యాన్ని విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బస్సు సౌకర్యం కల్పించిన సందర్భంగా ఆర్టీసీ నల్లగొండ ఆర్‌ఎం, డీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌లకు స్వీట్లు తినిపించి హర్షం వ్యక్తం చేశారు.

# తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

అప్పుడే పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లి ముర్రపాలు పట్టించినట్లయితే ఆ బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఎంపిడిఓ ఉమేష్‌చారి చెప్పారు. బుధవారం మండల సమాఖ్య కార్యాలయంలో వివోఏలకు, సంఘ బంధ అధ్యక్షులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని గ్రామీణ ప్రాంతంలోని మహిళ సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు. దానితో పాటు వర్షాకాలంలో గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తొట్లు గుంతలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు అభివృద్ధి చెంది విష జ్వరాలు వ్యాప్తి



చెందుతాయని వాటి నివారణకు ప్రజలకు అవగాహన కల్పించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సాయిగీత, డా.వందన, బిచ్చునాయక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కైరునిషా, ఏపియం సైదయ్య, ఏపిఓ లక్ష్మి, సిసిలు విజయలక్ష్మి, యాదయ్య, బివోఏలు, సంఘ

# ఎన్నికల హామీలు అమలు కాలేదు

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తిరుమలగిరికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదని చెప్పారు. బిక్కేరు వాగు తాటిపాముల, అనంతారం తదితర గ్రామాలలో ఇసుక దందా కొనసాగుతుందని దానిని ఆపడానికి పట్టించుకునే నాథుడే లేడని చెప్పారు. ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కనుసన్నలలో ఈ ఇసుక దందా కొనసాగుతుందని ఇక్కడ పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని పోలీసులు తలుచుకుంటే ఇసుక దందాలు ఆగుతాయని చెప్పారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు పట్టపగలు అడ్వకేట్ యుగంధర్‌పై దాడి చేస్తే దోషులను శిక్షించకుండా పెట్టి కేసు పెట్టి వదిలేసారని చెప్పారు. అదే గ్యాంగ్ ఫణిగిరిలో దాడి చేయడం వల్ల ఆ వ్యక్తి వారం రోజుల తర్వాత చనిపోయాడని తెలిపారు. ఇసుక దందాలు ఉన్న బిఆర్ఎస్ నాయకులు కింది నుండి పై స్థాయి నాయకులకు వాటాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. దళిత బంధులో తిరుమలగిరి మండలంలో అనేక అక్రమాలు జరిగాయని దళారులు ఫేక్ ఇన్వాయిసులు సృష్టించి దళితులకు అందాల్సిన పది లక్షలలో ఐదు లక్షలు ముట్టజెప్పి మిగిలిన డబ్బులు కాజేశారని ఆయన అన్నారు. దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ జరిపి దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30 వేల ఎకరాల ఆర్డినెన్స్



భూములు దళితుల నుండి ముఖ్యమంత్రి కెసిఆర్ గుంజుకున్నారని ఆయన అన్నారు. ఆర్డినెన్స్ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అతి తక్కువ ధరలకు కట్టబెట్టి వేలాది కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి దండుకున్నారని ఆయన ఆరోపించారు. యాదాద్రి జిల్లాలో కాందీ సీలకు భూములు 400 ఎకరాలపై కన్నేసిన మంత్రి, ఎమ్మెల్యే ఆ భూములను కాపాడాలని చూసిన జిల్లా కలెక్టర్, ఆర్డీఓలను వెంటనే బదిలీ చేయించారని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరదలలో సుమారు 30 మంది చనిపోతే వారి కుటుంబాల వద్దకు ముఖ్యమంత్రి కెసిఆర్ వెళ్లి పరామర్శించకుండా మహారాష్ట్రకు వెళ్లి రాజకీయం చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కుమారుడు కెటిఆర్ రాష్ట్రంలో వరదల తాకిడికి బ్రిడ్జిలు కొట్టుకపోతుంటే కేబుల్ బ్రిడ్జిల మీద తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, దాసరి శ్రీను, మండల అధ్యక్షులు మల్లేపాక కృష్ణ, బిఎస్‌పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారి శ్రీనివాస్‌కు ఉత్తమ కవి పురస్కారం

*నాగారం 02 ప్రభాతవార్త*

ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఆలూరి విల్సన్ ఫౌండేషన్ వారి ఇరవై ఒకటవ వార్షికోత్సవం సందర్భంగా త్యాగరాయ గాన సభలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానం చేసిన విశిష్ట సేవా పురస్కారాలలో మండల పరిషత్ కార్యాలయం నాగారం నందు మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న దారా శ్రీనివాస్‌కు సాహిత్యం ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి వారికి ఉత్తమ కవి పురస్కారం 2023ను ప్రముఖ కవి,



రచయిత, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.వడ్డేపల్లి కృష్ణ, డా.నాళేశ్వరం శంకరం, డా.శంకర్‌నారాయణ, పి.వి.పి అంజనీకుమారి మరియు ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఆలూరి విల్సన్, ప్రధాన కార్యదర్శి ఇందిర, కవులు, రచయితలు, సంఘ సేవకులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేష్టము

*నూతనకల్ 02 ప్రభాతవార్త*



పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పసిప్రాయంలో అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని అన్నారు. 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇందులో మహిళ శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, మండల వైద్యాధికారి అశితరెడ్డి, జిపిఎం గోవింద్, ఎంపిఓ శశికళ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజులత, పద్మ, హెల్త్ సూపర్‌వైజర్ మాణిక్యం, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*నూతనకల్ 02 ప్రభాతవార్త*

నేటి నుండి ఈ నెల 10వ తేది వరకు జరిగే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి కీసర అశితరెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నులి పురుగులు ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో నివారించవచ్చని తెలిపారు.






## తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రపాలు పట్టించడం వల్ల బిడ్డకు శ్రీరామ రక్ష అని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో నిర్వహించిన పట్టణస్థాయి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం ప్రకారం ఈ నెల 1 నుండి 7వ తేది వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇందులో మహిళ శిశు సంక్షేమశాఖ, ఆరోగ్య శాఖ, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో మెప్మా రిసోర్స్ పర్సన్లు, ఆర్‌పిలు స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, సిడిపిఓ సాయిగీత, ప్రభుత్వ వైద్యాధికారి డా.వందన, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, మెప్మా ఏడిఎంసి రేణుక, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, సిపిపిఓ సాయిగీత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కైరునిషా, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు తల్లిపాలపై అవగాహన పెంచుకొని బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాలని ఎంపిడిఓ భీంసింగ్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువులే దేశానికి సంపదని అలాంటి శిశువులకు జన్మనివ్వాలంటే గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలన్నారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. పుట్టిన గంటలోపే పిల్లలకు కన్నతల్లి ముర్రపాలు తాగించాలని ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు మాత్రమే తాపాలని ఏలాంటి ఆహారం ఇవ్వరాదన్నారు. ఆరు నెలల అనంతరం పాలతో పాటు పౌష్టికాహారం అందించవచ్చని పేర్కొన్నారు. పిల్లలకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వడంతో బలంగా పెరుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, ఏపిఎం నర్సయ్య, ఏపిఓ కృష్ణ, సిసిలు ఇద్దయ్య, యాదగిరి, ఎంపిటిసి కేతిరెడ్డి లతా విజయ్‌కుమార్‌రెడ్డి, మండల సమాఖ్య ఈసి మెంబర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వివోఏలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

*జాజిరెడ్డిగూడెం 02 ప్రభాతవార్త*

పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రపాలు తాపించాలని దీంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. బాలింతలు గర్భిణీలు, కిశోర బాలికలు అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపిఓ సందీప్‌కుమార్, సిహెచ్‌ఓ చరణ్, సిహెచ్‌ఓ అనిత, ఏపిఎం మల్లేష్, వివిఓలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టుతో విద్యా ప్రమాణాలు పెంపు

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*

తొలిమెట్టు కార్యక్రమంతో విద్య ప్రమాణాలు పెంపుతో పాటు గుణాత్మకమైన మార్పులు వస్తాయని ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి యొక్క పురోగతిని పర్యవేక్షించి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ అధికారి గురువయ్య, శిక్షణ పరిశీలకురాలు కమల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల సిబ్బంది ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి

## - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్

*మేళ్ళచెరువు ఆగస్ట్ 2 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం 28వరోజు గ్రామ పంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కొనసాగించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే జోక ్యం చేసుకొని గ్రామ పంచాయితీ సిబ ్బంది ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, బిల్ కలెక్టర్లను పంచాయితీ కార్యదర్శులుగా నియామకం చేయాలని, వారి న్యాయమైన కోర్కెలను అమలు చేయాలని కోరారు. ఈ సమ్మెలో శీలం శ్రీను, ముత్యాలు, పట్టెపు సైదులు, వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, అన్నెపంగు వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, జనిగె వెంకటేశ్వర్లు, కోడె సత్యం, చినపంగు




కోటయ్య, నాగిరెడ్డి, మోషయ ్య, వీరయ్య, కాశయ్య, ఉపేందర్, కిరణ్, నాగరాజు, సైదాచారి, నవీన్, అప్పమ్మ, కుమారి, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ్మతోపాటు అన్ని గ్రామపంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త*

తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు అన్నారు. తల్లిపాల వారోత్స వాల సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డితో కలిసితల్లిపాల వారోత్స వాల పోస్టర్‌ను ఆవిష ్కరించారు. తల్లిపాలు బిడ్డ కు ఆరోగ్యకరమని వీటి ప్రాముఖ్యత గురించి ప్రతి తల్లికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎడవెల్లి అశోక్‌రెడ్డి, ఐసిడిఎస్‌సూపర్‌వైజర్ యన్.రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు, మెప్మాసిబ్బంది, మున్సిపాల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.దిరి ్శంచర ్లలో... తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా దిరి ్శంచర్లలోని అంగన్వాడి మూడవ కేంద్రంలో బుధవారం తల్లిపాలపై



అవగాహన కల్పించారు. తల్లిపాలు బేబీ పుట్టిన దగ్గర నుంచి 2 సంవత్స రాలు ఇవ్వాలని, తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి, బిడ్డకు అనుబంధం పెరుగుతుందని, తల్లికి కా ్యన్సర్, రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడు కోవచ్చున్నారు. కాన్పు, కాన్పు దూరం పెరుగుతుందని, విధుల నిర్వహణ కూడా చక్కగా నిర ్వహించుకోవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార ్యక్రమంలో వి.చంద్రకళ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త*



గోవిందపురం 8వ వార్డునందు రమాబాయి కమిటి ఆధ్వర్యంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 147వ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ సౌజన్య ధనుంజయ పాల్గొని పింగళి వెంకయ ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం గోవిందపురం ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు బిస ్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమాభాయి కమిటి అధ్యక్షులు బొప్పని రాజు, బండి భాస్కర్, పాలడుగు రాజు, జెట్టి ప్రసాద్, రెంటాల కోటి, గొర్రె వీరబాబు, దగ్గుపాటిదీవెన, కుమార్, లింగాల అనిల్, మెండెం పెద లక్ష్మినర్సు, మన్యం వీరబాబు, దేశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

*మఠంపల్లి ఆగస్ట్ 2 ప్రభాతవార్త*

తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించాలని ఎంపిపి ముడావత్ పార్వతి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో తల్లిపాల వారో త్స వాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమా



నమని, తల్లిపాలతో తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. బిడ్డపుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ఆ పాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. పాలను పట్టించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా, రోగనిరోధకశక్తిని తట్టుకునే విధంగా ఉంటారని తల్లిపాల వారోత్స వాల సందర్భంగా అంగన్వాడి సిబ ్బంది అందుబాటులో ఉండి తల్లిపాల వారోత్స వాల ప్రాముఖ్యతను వివరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జానకిరాములు, ఎంపివో ఆంజనేయులు, స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఏపిఎ ం సౌజన్య, అంగన్వాడి సూపర్‌వైజర్లు వసంతలక్ష్మి, నిర్మల, కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొ న్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగస్ట్ 2 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్య లు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మఠంపల్లి తహసిల్దార్ సాయిగౌడ్ బదిలీ

*మఠంపల్లి ఆగస్ట్ 2 ప్రభాతవార్త*

మఠంపల్లి మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న డి.సాయిగౌడ్‌ను కోదాడ బదిలీ అయినట్లు బుధవారంప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మఠంపల్లి తహసిల్దార్‌గా ఎం.దేవదాస్‌ను ప్రభుత ్వం నియమించింది. సాయి గౌడ్ బదిలీ అనంతరం దేవదాస్ మఠంపల్లి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.




# తెలగరామయ్యగూడెం, గంటవారిగూడెంలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలి

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని తెలగరామయ్యగూడెం, గంటవారిగూడెంలను కలిపి నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఊట్కూరు సైదులు బుధవారం కోరారు. సూర ్యపేట జిల్లాలోని కొత్త గ్రామ పంచాయితీల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని, ఇప్పటికే హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల మండలంలో జానల్‌దిన్నె, లాల్‌లక్ష్మీపురంలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారని, పెంచికల్‌దిన్నె గ్రామ పంచాయితీపరిధిలో గల తెలగరామయ్యగూడెం, గంటవారిగూడెంలను కలిపి ఒక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయాలని కోరారు. చిన్న చిన్న గ్రామాలతో ప్రజాభివృద్ధి, గ్రామాభివృద్ధి జరుగుతుందని అన్నారు.

# క్రాంతికుమార్‌కు సేవా పురస్కార్ అవార్డ్

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త*



వివిధ రంగాలలో సేవలందించిన నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న మాజీ సర్పంచ్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధినేత సుంకర క్రాంతికుమార్ సేవా పురస్కార్ అవార్డ్‌కు ఎంపికై అవార్డ్ ను అందుకున్నారు. ఆలూరి కల ్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ 21వ వార్షికోత ్సవం సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందించిన వారికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో నిర్వహించిన సేవా పురస్కార అవార్డ్‌ల కార్యక్రమంలో పెంచికల్‌దిన్న మాజీ సర ్పంచ్, క్రాంతి నికేతన్ స్వచ ్ఛంద సంస్థ అధినేత సుంకర క్రాంతికుమార్‌కు సేవారంగ అవార్డును బహుకరించారు. తన సేవలను గుర్తించి పురస్కారాన్ని అందజేసిన అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలూరి విల్సన్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్‌సిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం

*పెన్‌పహాడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త*



మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో ఎన్‌సిసి - 31 బెటాలియన్ నల్లగొండ వారు పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి చదువుతున్న ఎన్‌సిసి విద్యార్థులకు బుధవారం ఎన్‌సిసి-ఎ సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ జి. ప్రమీల అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇవి విద్యార్థులకు భవిష్యత్‌లో బాసర ట్రిపుల్ ఐటిలో, గవర్నమెంట్ ఉద్యోగాల్లో చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు, ఎన్‌సిసి ఆఫీసర్ బీసు రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులను పర్మినెంట్ చేయాలి



కనగల్, ఆగస్టు 2 ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన గ్రామపంచాయితీ కార్మికుల నియోజకవర్గ స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామపంచాయితీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయితీరాజ్ కమీషనర్, కలెక్టర్, డిపివో, ఎంపిడివో, కార్యదర్శులు, సర్పంచ్‌లకు వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అధికారులు కార్మికులను బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోటీ కార్మికులను పెడితే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి కార్మికుల చిత్తశుద్ధి ఉంటే జెఎసి రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి కందుల సైదులు, కనగల్, తిప్పర్తి, నల్లగొండ, గుర్రంపోడు, మండలాల కన్వీనర్లు భీమగాని గణేష్, పోలే సత్యనారాయణ, పగిడిమర్రి సర్వయ్య, ఇరుగు ఏల్లేష్, జిల్లా విజయ్, కొంగల నర్సింహ, పాలడుగు చంద్రయ్య, కంచర్ల జానయ్య, కాశిమల్ల రాములు, ముర్సు మంజుల, సింగపంగ లింగమ్మ, నీల ఆంజనేయులు, భీమనపల్లి నాగమ్మ, సైదులు, శివ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం



చండూరు రూరల్,2ఆగష్టు,ప్రభాతవార్త:

చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామంలోతల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.సుజాత ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారితో సమావేశమై తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంఅని, పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు అందించడంతో వ్యాధినిరోధకంగా పని చేస్తుందన్నారు. ఆరు నెలలవరకు బిడ్డకు తల్లిపాలు అందించడం ఎంతో శ్రేయ స్కరం అన్నారు. బిడ్డకు తల్లి ముర్రుపాలు ఇవ్వడం వల్ల గర్భధారణ తరువాత రక్తస్రావ ప్రమాదం తగ్గి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని,భవిష్యత్తులో రొమ్ము,అండాశయ క్యాన్సర్,మదుమేహం వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు. ఊబకాయంవచ్చే ప్రమాదంనుండి తప్పించుకోవచ్చని, గర్భానికి పూర్వం ఉండే బరువును మళ్లీ పొందవచ్చన్నారు. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీగా ఉన్నప్పటి నుంచి పోషకవిలువలు ఉన్న గుడ్లు, చేపలు,పాలు ,తాజా కూరగాయలు, పండ్లు మొదలైనవి ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను గర్భిణీలు, బాలింతలు , కిషోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీగల సుభాష్,అంగన్వాడీ టీచర్లు పి.శిరీష్, ఎం.పుష్పవేణి, ఏఎన్ఎంలు, ఏ.లక్ష్మి, కె.స్వాతి, ఆశావర్కర్లు , తల్లులు,పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



చింతపల్లి,2ఆగష్టు, ప్రభాతవార్త:

నెల్వలపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి మల్లయ్య గత వారం రోజుల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందగా , బుధవారం మృతుని కుటుంబాన్ని నెల్వలపల్లి గ్రామ సర్పంచ్ ,సర్పంచులఫోరం అధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామార్శించి,ఆర్థిక సహాయంగా 10వేల రూపాయలను మల్లయ్య భార్య గార్లపాటి నర్సమ్మకు అందజేశారు .కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలగోని శారద వినోద్‌గౌడ్, వార్డు మెంబర్లు గార్లపాటి మల్లయనయ నక్క లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పోలగోని మహేందర్ గౌడ్, పార్టీ నాయకులు పోచంరెడ్డి సత్తిరెడ్డి, దాసరి వెంకటయ్య,శిరమోని మల్లేశం, బొల్లోజు ఏడుకొండలు,శెట్టిపల్లి రాములు,గార్లపాటి రామస్వామి, గార్లపాటి రామలింగయ్య, గార్లపాటి కోటయ్య ,తదితరులు ఉన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి,2ఆగష్టు, ప్రభాతవార్త:



తిరువాలావురం గ్రామానికి చెందిన పూల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా , బుధవారం దశదిన కర్మలో భాగంగా మృతురాలి చిత్రపటానికి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పూలమాల వేసి నివాళి లర్పించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొంతం శ్రీనివాస్‌రెడ్డి, వర్కలా సర్పంచ్ రవి, తిరుమలాపురం సర్పంచ్ తిరుపతమ్మ రవి, ఉప సర్పంచ్ ,అనిత కొండల్‌రావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కిషన్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు పులిజాల శ్రీకాంత్, ఉజ్జి నరసింహారావు,తోల్ల సైదులు, జోగు శ్రీను, తోటపల్లి గిరి, ఎర్ర శంకర్, జోగి కిరణ్; కుమేడి నగేష్ పాల్గొన్నారు.

## మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

..ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,2ఆగష్టు,ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల్లో మూడో సారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మండలం లోని శేరిపల్లి గ్రామానికి చెందిన యువకులు భారీఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, యాదవాచారి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




## అత్యాచార కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా

చండూరు రూరల్ క్రైమ్,2ఆగష్టు,ప్రభాతవార్త:

అత్యాచార కేసులో విచారణ అనంతరం నిందుడు గంట శంకర్ ముదిరాజ్ అనే వ్యక్తికి కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష10వేల రూపాయల జరి మానా విధించినట్లు చండూరు సిఐ వెంకటయ్య తెలిపారు.ఈ కేసు విచారణలో అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పి రమేష్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయగా, ఈ కేసులో ప్రస్తుత స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఉప్పు సురేష్ ,చండూరు సిఐ వెంకటయ్య,కోర్టు కానిస్టేబుల్ సరికొండ రామాంజనేయ రాజులు సాక్షులకు బ్రీఫ్ చేయడం జరిగింది. కాగా నేరస్తుడికి శిక్ష శిక్షపడేవిదంగా కృషి చేసి కోర్టు కానిస్టేబుల్ సరికొండ రమాంజనేయరాజును ఎస్ఐ,సిఐలు అభినందించారు.

## నూతన తహసీల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన జ్యోతి

కనగల్, ఆగస్టు 2 ప్రభాతవార్త



కనగల్ మండల నూతన తహసీల్దార్‌గా జ్యోతి బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె సాధారణ బదిలీల్లో భాగంగా కనగల్ తహసీల్దార్‌గా భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను రెవిన్యూ కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## గుత్తాను కలిసిన కలెక్టర్, అదనపు కలెక్టర్

నల్లగొండటౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు చేపట్టిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ బుధవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నల్లగొండలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బిడ్డపుట్టగానే ముర్రుపాలు పట్టించాలి

మాడ్గులపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

బిడ్డపుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని ఐసిడిఎస్ ఆగామోత్కూర్ సెక్టార్ సూపర్‌వైజర్ పరిణి రజిని అన్నారు. మాడ్గులపల్లి మండలం గండ్రవాని గూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొని బాలింతలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జానకితో పాటు బాలింతలు పాల్గొన్నారు. అదేవిధంగా మోత్కూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో అంగన్వాడీ టీచర్లు మిర్యాల హేమలత, పాకీరాబాను పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొంగిడి గృహంలో మూడవరోజు కొనసాగిన ఛండీయాగం






**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ఛండీయాగంలో మూడవ రోజు బుధవారం విష్ణుమూర్తి నక్షత్రమైన శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ సంపుటిత సుదర్శన హోమం, మహాలక్ష్మి సంపుటిత ఛండీయాగం 2 వేల తామరపూలతో పెరుగు, తేనె, నెయ్యి, తెల్లావాలతో చేయడం జరిగింది. సాయంత్రం కైలాస యంత్రార్చన సహస్రలింగార్చన, దీపార్చన, విశేషముగా కాళీ, చిన్నమస్త, తార, రాజశ్యామలా, త్రిపుర సుందరి, కమల, భువనేశ్వరి, ధూమావతి, భైరవి, బగళాముఖి అను పది అమ్మవార్లకు విశేష పూజా కార్యక్రమం జరిగింది. శివకేశవులకు బేధము లేదని అనునట్లు ఏకకాలంలో బుధవారం రోజున లింగార్చన నారాయణార్చన గొంగిడి వారి నిలయంలో కంచిపీఠ సిద్ధాంతి నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం 36 రకాలైన వివిధ హారతులతో అమ్మవారిని అర్చించడం, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

# కృంగిన భూములు

**-గండ్లు పడ్డ రోడ్డు**

**-ప్రయాణికులకు తప్పని తిప్పలు**



**గుండాల, ప్రభాతవార్త :** ఇటీవల వరుసగా వరుణదేవుడు కరుణించడంతో వానలన్ని దంచి కొట్టాయి. ఫలితంగా మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్ళే పక్కా బీటీ రోడ్లు వెళ్ళే భూములు కృంగిపోవడంతో రోడ్లన్ని గండ్లు పడ్డాయి. మండలంలోని సీతారాంపురం క్రాస్ రోడ్డు నుండి మరిపడిగా, గుండాల నుండి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట, జనగామ రోడ్డుకు వెళ్ళే రోడ్డు, గుండాల నుండి వయా నూనెగూడెం మీదుగా జనగామ క్రాస్ రోడ్డు వరకు వెళ్లే రోడ్డు వరద ప్రవాహానికి గండ్లు పడ్డాయి. తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టే పనిలో అధికారయంత్రాంగం నిమగ్నమైనప్పటికి మరిపడిగ నుంచి వయా సీతారాంపురం పోయే రోడ్డు భూమి పూర్తిగా కృంగిపోవడంతో ఆ దారి గుండా ప్రజలు వెళ్ళే మార్గాలు లేకుండా పోయాయి. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే పరిస్థితి నూనెగూడెం వెళ్ళే గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదిక మీద పక్కా మరమ్మత్తులు చేపట్టి, పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళే ప్రయాణికుల కష్టాలను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వానలు పడ్డప్పుడు పక్కా బీటీ రోడ్డు ఏయే గ్రామంలో ఏఏ ప్రదేశాల్లో దెబ్బతినే ప్రమాదాలు ఉన్నాయో వాటిని గుర్తించి పక్కా మరమ్మతులు చేపట్టడంతో పాటు కల్వర్టు నిర్మాణాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పనులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** తెలంగాణ హరిత హారం, తెలంగాణ క్రీడా ప్రాంగణంలు, పల్లె ప్రగతి పనులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపిఓలు, మున్సిపల్ కమీషనర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించి తెలంగాణకుహరితహారం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, జి.పి. భవనాలు నిర్మాణం, వైకుంఠధామంలో సౌకర్యాలపై సమీక్షించారు. ఆయా శాఖల మొక్కలు నాటి లక్ష్యంపూర్తి చేయాలని ఆదేశించారు. హరితహారం కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహించ వద్దని స్పష్టం చేశారు. మండలాలలో డిఆర్‌డిఓ, ఎంపిడిఓ లు పట్టణాలలో మున్సిపల్ కమీషనర్‌లు, అటవీశాఖలు హరితహారం లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలంలో హోంస్టెడ్ ప్లాంటేషన్ మొక్కలు పంపిణీపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పనులు త్వరగా పూర్తి చేయాలని, కనీసం గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయుటకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రతి వారం స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ సమీక్షిస్తారని అన్నారు. వైకుంఠధామంలో విద్యుత్ నీటి సౌకర్యం లేని చోట కల్పించాలని అన్నారు. జి.పి. భవనాలు మంజూరు చేసి వాటిని త్వరితంగా పూర్తి చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మండలాల వారిగా సమీక్షించి వారం రోజుల్లో పనుల్లో వేగం పెంచాలని అన్నారు.

# విద్యార్థులకు డిక్షనరీలు అందజేత

**మఠంపల్లి ఆగస్ట్ 2 ప్రభాతవార్త**

బ్యాంక్ ఆఫ్ బరోడా సంస్థ స్థాపించి 116సంవత్సరాలు అయిన సందర్భంగా చౌటపల్లి బ్యాంక్ ఆఫ్ బరోడావారు బుధవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు డిక్షనరీ బుక్స్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్‌బరోడా మేనేజర్ మోతీలాల్ మాట్లాడుతూ బ్యాంక్‌ను స్థాపించి 116 సంవత్సరా లు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు డిక్షనరీలను 70మంది విద్యార్థినీ, విద్యార్థులకు అందజే శామన్నారు. విద్యార్థులు బాల్యం నుండే చదువుపై ఆసక్తి కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదిగాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వి.రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ నమోదు రిజిస్టర్ను ఆకస్మికంగా పరిశీలించిన : కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట, జనవరి 01,ప్రభాతవార్త :** బుధవారం మధ్యాహ్నం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పెన్షన్లపై అందిన దరఖాస్తులపై అధికారులు తీసుకుంటున్న చర్యలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫిర్యాదుల నమోదు రిజిస్టర్ను పరిశీలించారు. ఫిర్యాదుదారుల నుండి వచ్చిన దరఖాస్తులను మండలాల వారీగా ఎంపీడీవోలకు పంపనైనదని డి ఆర్ డి ఓ కిరణ్ కుమార్ కలెక్టర్కు వివరించారు. ఎంపీడీవోలకు పంపిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక నుండి ప్రతి సోమవారం శాఖల వారీగా పెండింగ్లో ఉన్న ఫిర్యాదుల వివరాలను సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# గంజాయి కేసులో నిందితుడిపై పిడి యాక్టు



చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలింపు

**మునగాల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పౌర సమాజానికి విఘాతం కల్పించే, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన రాబిన్‌సన్ ఫెర్నాండెజ్ గంజాయి సరఫరా, రవాణా చేస్తుండగా పోలీసులు గుర్తించారు. నిందితుడు గంజాయితో పారిపోతుండగా వెంబడించిన మునగాల పోలీస్ సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకుని 120 కెజిల గంజాయిని సీజ్ చేసి అరెస్టు చేశారు. నిందితుడి మళ్లీ ఇటువంటి నేరాలకు పాల్పడవద్దనే ఉద్దేశ్యంతో అతనిపై పిడి యాక్టు అమలు చేసి బుధవారం చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇక ముందు ఎవరైనా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు రవాణా, సరఫరా చేసినా, కలిగి ఉన్నా, వ్యాపారం చేసిన ప్రజా ఆరోగ్యానికి భంగం కలిగించిన అటువంటి వారిపై పిడి యాక్టు అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. పిడి యాక్టు నమోదైన నిందితుడిని మునగాల సిఐ రాఘవులు ఆధ్వర్యంలో ఎస్ఐ లోకేష్, సిబ్బంది చంచల్‌గూడ సెంట్రల్ జైలు అధికారులకు అప్పగించారు. నిందితుడు సంవత్సరం పాటు జైలులో ఉంటాడని తెలిపారు.

# కేతేపల్లి మండలం కొప్పోలులో ఘరానా మోసం

**కేతేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

ప్రభుత్వం లబ్దిదారులకు మంజూరుచేసిన పింఛన్ డబ్బులతో పాటు నెలనెల పోస్టాఫీసులో దాచుకున్న కోటి రూపాయలను ఓబిపిఎం స్వాహా చేశాడు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొప్పోలులో పింఛన్ లబ్దిదారుల నుండి రూ. కోటి కాజేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జిపిఎం గుగులోత్ గోవింద్ నాయక్ పింఛన్ లబ్దిదారుల నుండి వేలిముద్రలు తీసుకొని పింఛన్ మరియు పొదుపు డబ్బులను దాదాపు రూ. కోటి డ్రా చేసి పారిపోయాడు. తమకు న్యాయం చేయాలని బాధితులు ఆందోళన చేస్తున్నారు.